

హైదరాబాద్ వార్త


# ఎటువెళ్తున్నారు.. ఏమైపోతున్నారు...

- వరుస మిస్సింగ్‌లతో నగరంలో కలకలం
- గ్రేటర్‌లో రోజుకు 10నుంచి 20 కేసులు నమోదు
- మిస్సింగ్ అయ్యేవారిలో మహిళలు, యువతులు, చిన్నారులే అధికం
- పోలీసులకు సవాళ్లుగా మారుతున్న దర్యాప్తు





**హైదరాబాద్, జూలై 13,ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో మనుషులు మాయం అయిపోతున్నారు. ఎటు వెళ్తున్నారో తెలియదు.. ఏమైపోతున్నారో తెలియదు..ఉన్నట్లుండి అదృశ్యమైపోతున్నారు. భాగ్యనగరంలో ఇటీవల వరుసగా చోటు చేసుకుంటున్న ఘటనలు నగరవాసులను కలవర పెడుతున్నాయి. మిస్సింగ్ అవుతున్నవారిలో యువతులు, మహిళలు చిన్నారులే ఉండటం ఆందోళన కలిగిస్తుంది. అలాగే మిస్సింగ్ కేసులు దర్యాప్తు పోలీసులకూ సవాలుగా మారింది. తాజాగా మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని సుతారిగూడకు చెందిన వరగంటి శైలజ తన ఇంట్లో పరువు పోయిందని లేఖ రాసి పెట్టి ఇంట్లోనుంచి వెళ్లిపోయింది. రెండేళ్లుగా ఓ అబ్బాయిని ప్రేమిస్తున్న శైలజ కొన్నిరోజులుగా అతడితో మాట్లాడటం మానేసింది. దీంతో ఈనెల 9న రాత్రి సమయంలో ప్రేమించిన యువకుడు మద్యం మత్తులో శైలజ ఇంటికి వచ్చి అసభ్యంగా తిట్టి వెళ్లిపోయాడు. మరుసటిరోజు 10వ తేదీన మధ్యాహ్నం ఇంట్లో చెప్పకుండా శైలజ వెళ్లిపోయింది. అయితే ఇంట్లో లెటర్ కనిపించింది. అందులో "అమ్మా ..అందరి ముందు నాపరవు పోయింది. నేను ఇంట్లో నుంచి వెళ్లిపోతున్నా.. నా కోసం వెతకకండి" అంటూ శైలజ లేఖలో పేర్కొంది. దీంతో కుటుంబసభ్యులు మేడ్చల్ పోలీసులను ఆశ్రయించగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. అలాగే కండ్లకోయ ప్రాంతానికి చెందిన కొండం వెంకటేశ్వరి(22) కొంతకాలంగా ఓ అపార్ట్‌మెంట్‌లో హౌస్ కీపింగ్ పనులు చేస్తుంది. ఈనెల 7వ తేదీన రాత్రి ఇంట్లో కుటుంబ సభ్యులు మాట్లాడుకుంటుండగా.. ఆమెకు ఫోన్ వచ్చింది. దీంతో ఫోన్ మాట్లాడుకుంటూ ఇంట్లో నుంచి బయటకు వెళ్లిన ఆమె తిరిగిరాకపోవడంతో కుటుంబ సభ్యులు మేడ్చల్ పోలీసులను ఆశ్రయించారు.

**కొన్ని పరిష్కారం..మిస్టరీగా మరికొన్ని కేసులు**

పోలీసులకు మిస్సింగ్‌కేసులు సవాళ్లుగా మారుతున్నాయి. కొన్ని కేసులు పరిష్కారమవుతున్నా.. అధిక శాతం కేసులు తేలకుండానే మిగిలిపోతున్నాయి. మిస్సింగ్ కేసుల్లో దాదాపు 85 శాతం కేసులు ట్రేస్ అవుతున్నా 15 శాతం మిస్టరీగానే మారుతన్నాయి. ఇలాంటి కేసులను సిఐడీకి ట్రాన్స్‌ఫర్ చేస్తున్నారు. సిసిటీఎన్ఎస్, పోలీస్ వెబ్‌సైట్‌లో అప్‌లోడైన డేటాబేస్ ఆధారంగా దర్యాప్తు జరుపుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా పోలీస్ యాప్స్‌తో పాటు బీట్ కానిస్టేబుల్స్, పెట్రోల్ వెయికిల్స్, బ్లూకోల్ట్స్, క్రైం ఇన్వెస్టిగేషన్ పోలీసులకు మిస్సింగ్ కేసు ఫొటోలను అందుబాటులో ఉంచారు. అయితే తమవారు ఎక్కడ ఉన్నారో.. ఎలా ఉన్నారో తెలియక కుటుంబ సభ్యులు ఆందోళన పడుతున్నారు. తమవారు కనిపించడం లేదంటూ పోలీసులను ఆశ్రయిస్తున్న వారి సంఖ్య రోజురోజుకు పెరిగిపోతుంది. ఆదృశ్యమవుతున్న వారిలో మహిళలు, యువతులతోపాటు చిన్నారులూ ఉన్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**అఖిల భారత మధ్యాహ్న భోజన పథకం కార్మిక సంఘం జాతీయ అధ్యక్షురాలు విజయలక్ష్మి**

**ధర్నాచౌక్, జూలై 13, ప్రభాతవార్త:** మధ్యాహ్న భోజనపథకం కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని అఖిల భారత మధ్యాహ్న భోజన పథకం కార్మిక సంఘం జాతీయ అధ్యక్షులు డాక్టర్ బి.వి.విజయలక్ష్మి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన పథకం కార్మికుల రాష్ట్రవ్యాప్త సమ్మెలో భాగంగా గురువారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో ఆ సంఘం ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించారు. ధర్నాకు ముఖ్యఅతిధిగా హాజరై ఆమె మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకం కార్మికులు నిరంతరం దోపిడికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో 54 వేల మందికి పైగా మధ్యాహ్న భోజన వంట కార్మికులు తమ విధులను నిర్వహిస్తున్నారని, వీరంతా పేద కుటుంబాలకు చెందిన మహిళలేనని తెలిపారు. రెండు దశాబ్దాలుగా ఈ పథకాన్ని కొనసాగించటానికి కార్మికులు ఎంతో కష్ట పడుతున్నారని, అప్పులు చేసి కూరగాయలు, కిరాణా సామాన్లు, కోడి గుడ్లు కొనుగోలు చేసి, వంటలు చేస్తూ ఉంటే వండిన వంటకు బిల్లులతోపాటు వేతనాలు సక్రమంగా అందక పోవటంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ఏఐటియూసీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాలరాజ్ మాట్లాడుతూ ఏడాదిన్నర క్రితం భోజన పథకం కార్మికులకు గౌరవ వేతనాన్ని మూడు వేలకు పెంచుతున్నామని ప్రకటించారు కానీ ఇప్పటివరకు వారి ఖాతాలలో జమ చేయకపోవటం ఏం న్యాయమని ప్రశ్నించారు. వంట కార్మికుల సమస్యలు పరిష్కారం అయ్యేవరకు ఏఐటియూసీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్, నాయకులు పి.ప్రేమ్‌పావని, కమలరెడ్డి, పూసల రమేష్, కొరిమి సుగుణ, కుంటల రాములు, దండు లక్ష్మణ్, ఏఐటియూసీ నాయకులు ఎం.నరసింహ, నండూరి కరుణకుమారి తదితరులు పాల్గొన్నారు.





మాట్లాడుతున్న విజయలక్ష్మి



మాట్లాడుతున్న సాయిబాబా

## ధరణి లోపాలే ప్రజల పాలిట శాపాలు

**టిడిపి సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షుడు సాయిబాబా**

**ధర్నాచౌక్, జూలై 13, ప్రభాతవార్త:** భూ సమస్యలు సత్వర పరిష్కారం కోసం అంటూ గొప్పలు చెప్పుకుంటూ తెచ్చిన ధరణి పథకం లో ఉన్న లోపాలే ప్రజల పాలిట శాపాలుగా మారాయని టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా ధ్వజమెత్తారు. గురువారం లోయర్‌ట్యాంక్‌బండ్‌లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ధరణి పోర్టల్ అంతా లోపాల పుట్టేనని, దీనివల్ల కొత్త భూసమస్యలు తలెత్తి, రైతుల మధ్య వివాదాలు పెరిగిపోయాయన్నారు. ధరణి వల్ల మేలు జరగకపోగా గ్రామాలలో కక్షలు, కార్పణ్యాలు పెరిగిపోవటమే కాకుండా డబుల్ రిజిస్ట్రేషన్లు ఎక్కువయి, హత్యలు, ఆత్మహత్యలకు దారితీస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం బీఆర్ఎస్ నేతల అక్రమ భూములను సక్రమం చేసుకోవటానికి మాత్రమే ధరణి పోర్టల్ తీసుకువచ్చారు తప్ప ఇది రైతుల కోసం, ప్రజల కోసం ఎంతమాత్రం కాదని స్పష్టం చేశారు. 1980కి పూర్వం ఎవరి ఆస్థులు ఎంత ఉంది, నేడు ఎంత ఉన్నాయో అందరికీ తెలుసన్నారు. ప్రజలకు మార్గదర్శకంగా, ప్రచార సారధిగా గొప్పలు చెప్పుకుంటున్న ముఖ్యమంత్రి ముందుగా ఆయన ఆస్థులు, ఆయన కుటుంబ సభ్యుల ఆస్థులను ధరణి పోర్టల్‌లో రిజిస్టర్ చేసుకుని ప్రజలకు చూపించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు నల్లెల్ల కిషోర్, పి.బాలరాజ్‌గౌడ్ పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఉజ్వల్ బూయాన్‌కు శుభాకాంక్షలు

**నాంపల్లి, జూలై 13 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉజ్వల్ బుయాన్ సుప్రీం కోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందిన శుభసందర్భంగా గురువారం నాంపల్లి క్రిమినల్ కోర్టు బార్ అసోసియేషన్ 2021-22 కమిటీ ప్రధాన కార్యదర్శి జులకంటి వేణుగోపాల్, సంయుక్త కార్యదర్శి జక్కుల లక్ష్మణ్,సభ్యుడు పులిపాక శ్రీకాంత్‌లు ఆయన్ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. జస్టిస్ ఉజ్వల్ బుయాన్ 2021-22 సంవత్సరంలో హైదరాబాద్ జిల్లా ఫోర్ట్‌పోలియో జడ్జిగా ఉన్నప్పుడు సీబిఐ భవన సముదాయంలో బార్ అసోసియేషన్‌కు అలాట్‌చేసి ప్రారంభించినందుకు, మెట్రోపాలిటన్ క్రిమినల్ కోర్టు బార్ అసోసియేషన్ వెబ్‌సైట్ ప్రారంభించినందుకు నాంపల్లి కోర్టు న్యాయవాదులు తరఫున వారు కృతజ్ఞతలు తెలిపారు.



జస్టిస్ ఉజ్వల్ బుయాన్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న బార్ అసోసియేషన్ ప్రధాన సంయుక్త కార్యదర్శులు, సభ్యుడు

**శ్రీఅక్కన్న మాదన్న మహంకాళీ దేవాలయంలో**

# బోనాల ఉత్సవాల ప్రత్యేక ఫొటో ప్రదర్శన



బాలికకు బహుమతి ప్రదానం చేస్తున్న దక్షిణ మండలం డిసిపి సాయి చైతన్య

**చార్మినార్, జూలై 13 ప్రభాతవార్త :** ఆషాడ మాసం బోనాల జాతర ఉత్సవాలు సందర్భంగా పాతబస్తీలో గట్టి బందోబస్తును ఏర్పాటు చేశామని దక్షిణ మండలం డిసిపి పి.సాయిచైతన్య అన్నారు. బోనాలు జాతర ఉత్సవాలను పురస్కరించుకుని హరిబౌలి శ్రీఅక్కన్న మాదన్న మహంకాళీ దేవాలయంలో ఏర్పాటు చేసిన 74 సంవత్సరాల బోనాల ఉత్సవాలకు సంబంధించిన ప్రత్యేక ఫోటో ప్రదర్శనను ఆయన ప్రారంభించారు. అదేవిధంగా వ్యాసరచన, వక్తృత్వ పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్ధులకు డిసిపి సాయి చైతన్య బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీఅక్కన్న మాదన్న మహంకాళీ దేవాలయం బోనాల ఉత్సవాలకు సంబంధించిన ఫోటో ప్రదర్శన ఎంతో అద్బుతంగాఉందని తెలిపారు. డిసిపి సాయి చైతన్య, మీర్‌చౌక్ ఎసిపి దామెదర్‌రెడ్డి, మొగల్‌పుర సిఐ శివకుమార్‌లు దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ కార్య క్రమంలో దేవాలయం కమిటీ ప్రతినిధులు రామ్‌దేవ్ అగర్వాల్, కె.దత్తాత్రేయ, రాజారత్నం, భరత్ ప్రకాష్, డి.ఆర్.ప్రభాకర్, ఎస్.పి.క్రాంతి కుమార్, ఎం.వినోద్‌కుమార్, జగ్‌మోహన్ కపూర్, జి.శ్రీనివాస్, జోగేందర్ సింగ్, మహేష్, సూరి, సాయినాథ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## నేత్రపర్వంగా శాస్త్రీయ నృత్య సమ్మేళనం సింగిడి నృత్యంగాణ

**రవీంద్రభారతి, జూలై 13 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో ప్రముఖ సాంస్కృతిక సంస్థ సింగిడి ఆధ్వర్యంలో ఈ నెల 19 సాయంత్రం 5గంటల నుండి రవీంద్రభారతి ప్రధాన మందిరంలో భారతీయ సంప్రదాయ శాస్త్రీయ, సంప్రదాయ నృత్య సమ్మేళనం నృత్యంగాణ శీర్షికన నేత్రపర్వంగా నిర్వహించనున్నట్లు సంస్థ అధ్యక్షుడు విశ్వకర్మ డి.రమేష్‌కుమార్ మీడియాకు తెలిపారు. ఈ కార్యక్రమంలో కెనడాకు చెందిన మేరీ ఇలన్ గోవన్ భరతనాట్యం; యు.కె.లోని స్కాట్లాండ్‌కు చెందిన శ్రీలక్ష్మి, శ్రీనిధి, ఝూర్ఖండ్‌కు చెందిన గీతాంజలిలచే సెరైకెలా చావు; కేరళకు చెందిన ఆతిరనందన్‌చే కథాకళి, కర్ణాటకకు చెందిన రెమోనాచే యక్షగాన నృత్యప్రదర్శనలుంటాయని ఆయన వివరించారు.

ఈ కార్యక్రమానికి సింగిడి సంస్థకు చెందిన అంతర్జాతీయ ప్రతినిధులు అంజనా రాజపక్షే శ్రీలంక, కిషోర్ ఇటలీ; శ్రీదేవి మలేషియా తదితరులు హాజరవుతారని విశ్వకర్మ వివరించారు. అధికసంఖ్యలో నృత్యకళాప్రియులు, ఔత్సాహిక ప్రేక్షకులు విచ్చేసి ఆయా ప్రదర్శనలను ఆసాంతం తిలకించి కళాకారులను ప్రోత్సహించి విజయవంతం చేయాలని కోరారు.

## బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్యకు తులసి శ్రీనివాస్ రాజీనామా

**సైఫాబాద్, జులై 13 ప్రభాతవార్త:** తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల అధ్యక్షుడు తులసి శ్రీనివాస్ తన పదవి రాజీనామా చేశారు. ఈ మేరకు రాజీనామా లేఖను సమాఖ్య అధ్యక్షుడు వెన్నంపల్లి జగన్‌మోహన్‌శర్మకు లేఖ పంపడం జరిగిందని శ్రీనివాస్ తెలిపారు. వ్యక్తిగత కారణాల వల్ల సమాఖ్యకు పూర్తి సమయం కేటాయించలేకపోవడం వల్లనే రాజీనామా చేయడం జరిగిందని గురువారం నాడిక్కడ పత్రికలకు విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గత 9 సంవత్సరాలుగా సమాఖ్య తనపైన ఉంచిన బాధ్యతలను శక్తిమేరకు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ నెల 9వ తేదీన సరూర్‌నగర్‌లో నిర్వహించిన బ్రాహ్మణ గర్జనలో బ్రాహ్మణుల డిమాండ్లను రాజకీయ పార్టీల దృష్టికి తీసుకురావడంలో సఫలీకృతం అయ్యామన్నారు. ఈ అవకాశాన్ని కల్పించిన రాష్ట్ర అధ్యక్షుడికి ఆయన కృతజ్ఞతులు తెలిపారు.

## 23,24 తేదీల్లో ఎస్ఐడబ్ల్యూపిసి గ్లోబల్ సదస్సు

**హైదరాబాద్,జూలై 13,ప్రభాతవార్త:** ఈనెల 23,24తేదీల్లో తెలంగాణ ఛాంబర్‌ఆఫ్ ఈవెంట్స్ ఇండస్ట్రీ (టిసిఈఐ) ఆధ్వర్యంలో హెచ్ఐసిసి హైటెక్స్‌లో ప్రతిష్టాత్మక సౌత్‌ఇండియన్ వెడ్డింగ్ ప్లానర్స్ కాంగ్రెస్ ( ఎస్ఐడబ్లూపిసి) గ్లోబల్ సదస్సు నిర్వహించడంతో అలాగే టిసిఈఐ ఎక్సలెన్స్ అవార్డులను ప్రధానం చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈమేరకు గురువారం బేగంపేట్‌లోని టూరిజం ప్లాజాలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్ కార్యక్రమ బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ఛాంబర్‌ఆఫ్ ఈవెంట్ ఇండస్ట్రీ తెలంగాణ వైభవాన్ని ప్రపంచ వ్యాప్తంగా చాటుతుందన్నారు. ఈవెంట్ల ప్రమేయం లేకుండా ఏ కార్య క్రమం జరగడం లేదన్నారు. సిఎం కెసిఆర్,మంత్రి కెటిఆర్ నాయకత్వంలో తెలంగాణలో ప్రతిపరిశ్రమ వేగంగా పురోగతి సాధిస్తుందన్నారు. ఈకార్యక్రమంలో టిజి శ్రీకాంత్, టిసీసీఐ ప్రెసిడెంట్ బలరాం బాబు, జనరల్ సెక్రటరీ రవి బూర, ఎస్ఐడబ్ల్యూపిసి కన్వీనర్ శ్రవన్ మాదిరాజు, రమేష్ ముప్పన పాల్గొన్నారు.

# ముగిసిన లాల్‌బజార్ బోనాల జాతర

**తిరుమలగిరి, జూలై 13 ప్రభాతవార్త:** లాల్‌బజార్ మహంకాళి అమ్మవారి బోనాల జాతరలో 2వ రోజు భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో దూప, దీప, నైవేద్యాలతోపాటు అమ్మవారికి బోనాల మొక్కులు చెల్లి ంచుకున్నారు. బోనాల జాతరలో భాగంగా మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ లాల్‌బజార్ మహంకాళి అమ్మవారి ఆలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు చేసి అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆషాడమాసంలో బోనాల జాతరను జరుపుకునే అణవాయితీ కొనసాగుతుందన్నారు. అమ్మవారి మొక్కులు చెల్లించుకోవడంవల్ల పిల్లాపాపలు చల్లంగా ఉంటారన్నారు. రాష్ట్రంలో అత్యంత పవిత్రంగా అమ్మవారి జాతను జరుపుకోవడం తెలంగాణ ప్రాంత ప్రజల విశిష్టతకు నిదర్శనమన్నారు. అందరిని చల్లంగ చూడాలని అమ్మవారిని ఆయ వేడుకున్నారు. అదే విధంగా పలహార బండ్ల ఊరేగింపులో అమ్మవారి భక్తులతోపాటు శ్రీగణేష్ పాల్గొన్నారు. లాల్‌బజార్ బోనాల జాతర ఎంతో ప్రముఖ్యఉందని చెప్పారు. అమ్మవారి ఆశీసు ్సలు కంటోన్మెంట్ ప్రజలపై చూపాలని శ్రీగణేష్ అమ్మవారిని వేడుకు న్నారు. గురువారం 2వరోజు లాల్‌బజార్ ప్రాంత మంతా జనసందోహంగా ఉండడం విశేషం. బోనాల జాతర సందర్భంగా పలు ఆలయాల్లో పలహార బండ్ల ఊరేగింపులో బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు గణేష్ పాల్గొని లాల్‌బజార్ మహంకాళి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.



లాల్‌బజార్ బోనాల జాతరలో పాల్గొన్న మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తదితరులు

**ఘనంగా పలహార బండ్ల ఊరేగింపు . .**

లాల్‌బజార్ మహంకాళి అమ్మవారి బోనాల జాతర సందర్భంగా పలహార బండ్ల ఊరేగింపు చేసి భక్తి పారవశ్యాన్ని చాటుకున్నారు. అమ్మవారిని దరి ్శంచుకునేందుకు పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారి సేవలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మర్రి రాజశేఖర్ రెడ్డి, గజ్జెల నాగేశ్, క్రిషంక్, పిడమర్తి రవి, నాయకురాళ్లు లాస్య నందిత, నాగినేని సరితలు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు పలువురు రాజకీయ నాయకులకు శాలువలతో ఘనంగా సత్కరించారు.

**గురువారం రంగం . .**

ప్రతి సంవత ్సరం మాదిరిగానే అమ్మవారి బోనాల జాతర మరుసటి రోజే రంగం జరుపుకునే అణవాయితీ ఉంది. ఈ రంగంలో పచ్చి కుండపై నిల్చొని ఎర్రుల జగదీశ్ భవిష్యవాణి వినిపించారు. మహిళలు ఐదు వారాల పాటు పసుపు, కుంకుమలతో ప్రత్యేక పూజలు చేయాలన్నారు. వర్షాలు కురుస్తాయి, పంటలు సమృద్ధిగా పడతాయని భవిష్యవాణిలో వినిపించారు. స్థానికులతో పాటు అమ్మవారి భక్తులు అందరిని చల్లంగ చూడాలని అమ్మవారిని వేడుకున్నారు. రెండు రోజులు జరిగిన బోనాల జాతర ప్రశాంతంగా ముగిసింది.

## కెబిఆర్ పార్కులో మహిళా నిర్మాతకు వేధింపులు

**బంజారాహిల్స్ పిఎస్‌లో ఫిర్యాదు**

**హైదరాబాద్, జూలై 13,ప్రభాతవార్త:** బంజారాహిల్స్‌లోని కెబిఆర్ పార్కులో ఓ మహిళా నిర్మాతను వేధించిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ..జూలై 9న ఆనిర్మాత కెబిఆర్ పార్కులో జాగింగ్ చేస్తున్నారు. ఆకస్మాత్తుగా ఓవ్యక్తి వచ్చి ఆమెతో అసభ్యతగా అశ్లీల హావభావాలు ప్రదర్శించాడు. ఫోన్ కెమెరాతో ఫొటోలు తీయడానికి ప్రయత్నించాడు. గంట వ్యవధిలో మూడు సార్లు ఇలా జరిగింది. దీంతో ఆమె బంజారాహిల్స్ పిఎస్‌లో ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకున్న పోలీసుల నిందితుడి కారు నంబర్ ఆధారంగా దర్యాప్తు చేస్తున్నారు. వివిఐపిలతో పాటు మార్నింగ్ వాకింగ్‌కి ప్రసిద్ది చెందిన కెబిఆర్ పార్కులో గతంలోనూ ఇలాంటి ఘటనలు జరిగాయి.

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

**దుండిగల్, జూలై 13 ప్రభాతవార్త :** విద్యుత్ తీగలకు అడ్డు తగులుతున్న చెట్ల కొమ్మలను తొలగించడంలో భాగంగా దొమ్మర పోచంపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్-2 పరిధిలోని పలు ప్రాంతాల్లో శుక్రవారం(14-07-2023) విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఏఈ సురేందర్‌రెడ్డి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. 11కెవి ఇండోఫ్యాబ్ ఫీడర్, ఎమ్మెల్లార్ ఫీడర్, ఇండియన్ ఆయిల్ ఫీడర్‌ల పరిధిలోని ఎమ్మెల్లార్ కళాశాలలు, సాయిపూజకాలనీ, సర్వే నంబర్ 120 కాలనీలు, మేడ్చల్ ప్రధాన రహదారి, పోలీస్‌స్టేషన్, తహాసీల్దార్, మున్సిపల్ కార్యాలయాల పరిసర ప్రాంతాల్లో ఉదయం 9గంల నుండి మధ్యాహ్నం 1గంల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు. సమస్యను గుర్తించి వినియోగదారులు తమతో సహాకరించాల్సిందిగా ఏఈ కోరారు.

**చార్మినార్ పరిధిలో...**

**చార్మినార్,జూలై 13 ప్రభాతవార్త :** విద్యుత్ మరమ్మతులు కారణంగా ఈ నెల 14వ తేదీ శుక్రవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు జనప్రియ ఎబిసి ఫీడర్ పరిధిలో, మధ్యాహ్నం 2 గంటలు నుంచి సాయంత్రం 5 గంటలు వరకు జనప్రియ ఒహెచ్ ఫీడర్ పరిధిలో,ఏజి కాలనీ ఫీడర్ పరిధిలో సాయంత్రం 3 గంటలు నుంచి 5 గంటలు వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు చార్మినార్ సిబిడి అధికారులు వెల్లడించారు.

## కనుల పండువగా సాగిన బోనాల వేడుకలు



బోనాల వేడుకల్లో పాల్గొన్న బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ పి.రాజేందర్‌రెడ్డి

**నార్సింగి, జూలై 13 ప్రభాతవార్త :** బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్‌లోని హైదర్షాకోట్‌లో గురువారం బోనాల వేడుకలు కనుల పండువగా జరిగాయి. గ్రామంలోని బొడ్రాయి వద్ద, గాలిపోచమ్మ అమ్మవారి ఆలయం వద్ద వందలాది మంది భక్తజనులు మొక్కులను చెల్లించుకున్నారు. గ్రామం అంతా బోనాల పాటలతో మార్మోగిపోతుంది. మహిళలు అందంగా ముస్తాబు చేసిన మట్టికుండ బోనాలను తలపై పెట్టుకొని అమ్మా రావె గుమ్మాడి మాయమ్మా రావె గుమ్మాడి అంటూ పాటలు పాడుతూ ఆలయాలకు చేరుకొని మొక్కులు చెల్లించుకున్నారు. డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డితో పాటు బోనాల ఉత్సవ కమిటీ చైర్మన్ యాదిరెడ్డి, కార్పొరేటర్ సంతోషి రాజిరెడ్డి, పుర ప్రముఖులు మల్లారెడ్డి, నర్సింహారెడ్డి, రాంరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, రాజిరెడ్డి, కుమార్‌యాదవ్, సదానంద్‌గౌడ్, దశరథ్, అర్జున్ యాదవ్ తదితరులు పాల్గొని ఉత్సవాలు విజయవంతం అయ్యేలా చూశారు. పోతురాజులు, శివసత్తులు చేసిన విన్యాసాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. కళాకారులు లయబద్ధంగా డప్పులు కొడుతూ చేసిన సందడి గ్రామస్థులను ఆనందడోలికల్లో ముంచెత్తింది. గాలిపోచమ్మ ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమంను నిర్వహించారు. అలాగే నార్సింగి మున్సిపల్ పరిధిలోని ఖానాపూర్‌లో సైతం బోనాల వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో మాజీ ఎంపిపి మల్లేష్, మాజీ సర్పంచ్ నర్సిహ్మా, కౌన్సిలర్ అమరేందర్ రెడ్డి, పురప్రముఖులు గండయ్య, లక్ష్మీనారాయణ, రాజు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## నంది నాటక పోటీలకు కళాకారుల పరిశీలన నిబంధనలు సడలించాలి

**తెలంగాణ నాటక సమాజాల సమాఖ్య విజ్ఞప్తి**

**నాంపల్లి, జూలై 13 ప్రభాతవార్త :** కొన్నేళ్లుగా నిలిచిపోయిన నంది నాటకపోటీలు, అవార్డులను పునరుద్దరిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇటీవల ప్రకటించడాన్ని స్వాగతిస్తూ, అందులో తెలంగాణ రాష్ట్రంలోని రంగస్థల కళాకారులకు అవకాశం కల్పించినందుకు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డికి, టీవి, థియేటర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పోసాని కృష్ణమురళికి, ఎం.డి విజయ్‌కుమార్‌రెడ్డికి, ఎఫ్‌డిసి అధికారులకు తెలంగాణ రాష్ట్ర నాటక సమాజాల సమాఖ్య అధ్యక్షుడు తడకమళ్ళ రాంచంద్రరావు, ప్రధాన కార్యదర్శి బి.ఎం.రెడ్డి, ప్రసార కార్యదర్శి వరకవుల దుర్వాసరాజులు మీడియా ద్వారా కృతజ్ఞతలు తెలుపుతూ ఈ సందర్భంగా తమ ముఖ్య సూచనను తప్పక పరిశీలించి పరిగణనలోకి తీసుకుని ఆచరించాలని కోరారు. నంది నాటక పోటీలకు ఏపి బయటి ప్రాంతాల సమాజాలు ఏపిలోని ఏదో ఒక ప్రదేశంలో పరిశీలన (స్క్రూటినీ) ఇవ్వాలన్న నిబంధన కష్టతరం, ఖర్చుతో కూడుకొని, వ్యయప్రయాసలు, వసతి సదుపాయాలకు ఇబ్బందులకు గురిచేస్తుందని, ఎంతెంతో దూరం నుండి వచ్చి ఏపిలో స్క్రూటినీ ఇవ్వడం సమాజాలకు అన్నివిధాలా కష్ట నష్ట దాయకమవుతున్న కారణంగా వీటన్నింటిని సహృదయంతో గమనించి ఈ నిబంధన సడలించి బయటి సమాజాల స్వస్థలాలోనే స్క్రూటినీలు చూడాలని, సమాజ సభ్యులు 30, 40 మంది అంతదూరం వచ్చి స్క్రూటినీలివ్వడంకన్నా జడ్జీలు రావడం సులభమని గమనించి తమ విజ్ఞప్తిని నిర్వాహకులు తప్పక మన్నించాలని మనవి చేస్తున్నామని, సానుకూలంగా స్పందిస్తారని ఆశిస్తున్నామన్నారు. భవిష్యత్తులో ఇది తెలంగాణలో ప్రభుత్వ థియేటర్ అవార్డులకు ఆనవాయితీ ఉండాలని ఆకాంక్షిస్తున్నామని వారు పేర్కొన్నారు.

# కనులపండువగా గంగ-గౌరి కూచిపూడి నృత్యరూపకం

**రవీంద్రభారతి, జూలై 13 ప్రభాతవార్త :** ప్రముఖ సాంస్కృతిక సంస్థ కూచిపూడి నృత్య నిలయం ఆధ్వర్యంలో రవీంద్రభారతి ప్రధాన మందిరంలో దండిబొట్ల నారాయణమూర్తి రచన, ప్రఖ్యాత నాట్యగురువు డా. భాగవతుల సేతురాం నృత్యరూపకల్పనలో శాస్త్రీయత ఉట్టిపడుతూ నవీనతకు అద్దంపడుతూ ప్రముఖ కూచిపూడి నృత్య కళాకారిణులు గౌరిగా శ్రీకృతి, గంగగా శ్రేష్ట, శివుడుగా ఉదయ్‌లతోపాటు నర్తకులుగా మోహత్ రాం, రాగిణి, సుష్మ, శ్రేయ, సృజన, ప్రణవి, సింధూరి, రాజశ్రీ తదితర కళాకారుల అద్భుత ప్రదర్శన గంగ-గౌరి కూచిపూడి నృత్యరూపకం విచ్చేసిన అశేష ప్రేక్షకులను, ఔత్సాహిక ప్రజానీకాన్ని ఆద్యంతం కన్నులపండువగా అలరించి రంజింపజేసింది. నాట్యగురువు డా. భాగవతుల సేతురాం నట్టువాంగం, కొరియోగ్రఫీ; శారదరెడ్డి, మంత శ్రీనివాస్‌లు గాత్రం; ఎస్.నాగేశ్వరరావు మృదంగం; కె.అనిల్‌కుమార్ వయోలిన్; జె.దత్తాత్రేయ వేణువులతో అద్భుత వాద్యసహకారం అందించి నృత్యరూపకాన్ని మరింత రక్తికట్టించారు. కేంద్ర సంగీత నాటక అకాడమీ సభ్యురాలు డా. ఎస్పీ భారతి సభాధ్యక్షతన జరిగిన సభా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర సంగీత నాటక అకాడమీ అధ్యక్షురాలు దీపికారెడ్డి, ప్రత్యేక అతిథులుగా వనజ ఉదయ్, పి.రమాదేవి, హరితేజ తదితరులు పాల్గొని కళాకారులను ఎంతగానో శుభాభినందనలు తెలిపారు.



గంగ-గౌరి కూచిపూడి నృత్యరూపకంలో ఒక దృశ్యం



శ్రీలతశోభన్‌రెడ్డికి బోనాల ఆహ్వానపత్రికను అందజేస్తున్న నిర్వాహకులు

### కట్టమైసమ్మ పోచమ్మ బోనాలకు డిప్యూటీ మేయర్‌కు ఆహ్వానం

**తార్నాక, జూలై 13 ప్రభాతవార్త :** సికింద్రాబాద్‌లోని కట్ట మైసమ్మ దేవాలయం ఆధ్వర్యంలో నిర్వహించనున్న బోనాల ఉత్సవాలకు హాజరు కావాలని కోరుతూ గురువారం నగర డిప్యూటీ మేయర్ శ్రీలతశోభన్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు మోతె శోభన్‌రెడ్డిలకు ఆలయ కమిటీ నిర్వాహకులు ఆహ్వానం పలికారు. తార్నాకలోని క్యాంపు కార్యాలయంలో డిప్యూటీ మేయర్‌ను సితాఫల్‌మండి డివిజన్ కార్పొరేటర్ సామల హేమ, ఆలయ నిర్వాహకులు మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. బోనాల వేడుకలను హాజరుకానున్నట్లు వారు చెప్పారు.

### సమస్యల పరిష్కారానికి కృషి : కార్పొరేటర్



సమస్యలను తెలుసుకుంటున్న కార్పొరేటర్ శాంతిసాయిజన్ శేఖర్

**నాచారం, జూలై 13ప్రభాతవార్త :** డివిజన్‌లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషిచేస్తున్నట్లు కార్పొరేటర్ శాంతిసాయిజన్ శేఖర్ పేర్కొన్నారు. స్థానికుల ఫిర్యాదు మేరకు కార్పొరేటర్ నాయకులు, అధికారులతో కలిసి రాఘవేంద్రనగర్ కాలనీలో పర్యటించి ప్రజలతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. అదేవిధంగా అన్నపూర్ణకాలనీలో కొనసాగుతున్న సిమెంట్ రోడ్డు, డ్రైనేజీ పైపులైన్ పనులను పరిశీలించి త్వరగా పూర్తిచేసేలా చూడాలని జలమండలి డీజీఎం సతీష్‌కు చెప్పారు. రాఘవేంద్రనగర్‌లో మంజూరైన రోడ్డు పనులను ప్రారంభించనున్నట్లు చెప్పారు. అదేవిధంగా స్థానికంగా వేసిన హెచ్‌డీ పైపులైన్ నుంచి కనెక్షన్లు ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాయిజన్ శేఖర్, విఠల్ యాదవ్, కట్టబుచ్చన్న గౌడ్, ఆనంద్ తధితరులు పాల్గొన్నారు.

### అమ్మవారి ఘట్టానికి పూజలు చేసిన కార్పొరేటర్



అమ్మవారి ఘట్టానికి పూజలు చేసిన కార్పొరేటర్ రాకేష్‌జైస్వాల్ తదితరులు

**అఫ్జల్‌గంజ్, జూలై 13ప్రభాతవార్త:** ఆషాడ మాసం బోనాల ఉత్సవాలను పురస్కరించుకుని గౌలిగూడ మహంకాళి దేవాలయం నుంచి బయలు దేరి అమ్మవారి ఘట్టానికి గౌలిగూడ అమ్మవారి ద్వారం వద్ద జాంబాగ్ డివిజన్ బిజెపి కార్పొరేటర్ రాకేష్ జైస్వాల్ స్వాగతం పలికారు.అమ్మవారి ఘట్టానికి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రాజు యాదవ్, సంజయ్, అనిల్, రామకృష్ణ, రవి, నర్సింగ్, సాయిరామ్, బాబు తదితరులు పాల్గొన్నారు

### పలహారపు బండ్లకు స్వాగతం



పలహారపు బండ్లకు స్వాగతం పలుకుతున్న ఎన్.ఆర్.లక్ష్మన్‌రావుగుప్త

**బేగంబజార్, జూలై 13 ప్రభాతవార్త:** ఆషాడ మాసంలో జరిగే బోనాల పండుగ సంస్కృతి, సంప్రదాయాలకు నిలయమని తెలంగాణ భజరంగ్ సేనా అధ్యక్షులు ఎన్.ఆర్.లక్ష్మన్‌రావు గుప్త అన్నారు. గౌలిగూడలో బోనాల ఉత్సవాలను పురస్కరించుకుని శివ శక్తి సేవా మండల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేదిక నుంచి పలహారపు బండ్లకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో రమేష్‌యాదవ్, గణేష్‌యాదవ్, బండారు జగదీష్, అనూప్, శాస్త్రి, పాపయ్య, నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

### వైభవంగా బోనాల పండగ

**గోషామహల్, జూలై 13 ప్రభాతవార్త:** గోషామహల్ డివిజన్‌లోని పలు ప్రాంతాలల్లో బోనాల పండుగ అంగరంగ వైభవంగా నిర్వహించారు. చాక్నవాడి, గోషామహల్, చందన్‌వాడి తదితర బస్తీల్లో నెలకొన్న అమ్మవారి దేవాలయాలల్లో అమ్మవారి బోనాలు,తొట్టెలను సమర్పించారు. పలహారపు బండ్ల ఊరేగింపు, పోతరాజు నృత్యాలు, బ్యాండ్ మేళాల మధ్య యువకులు కేరింతలు జోరు అందుకున్నాయి. బేగంబజార్ డివిజన్ బిజెపి కార్పొరేటర్ జిహెచ్ఎంసి పక్షనేత గొంటి శంకర్‌యాదవ్, గోషామహల్ నియోజక వర్గం బిఆర్ఎస్ ఇన్‌చార్జ్ నందకిషోర్‌వ్యాస్, బిజెపి నాయకులు డి.గోపాల్‌జీ, ఉద్యమ నేత ఆర్వీ మహేందర్‌కుమార్, బిఆర్ఎస్ యువ నాయకులు అశీష్‌కుమార్‌యాదవ్ పలు ఆలయాలల్లో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. నిర్వాహకులు వారిని శాలువ కప్పి సన్మానించారు.

### పాతబస్తీలో గట్టి బందోబస్తు : ఏసిపి రుద్ర భాస్కర్

**చార్మినార్, జూలై 13 ప్రభాతవార్త :** ఈ నెల 16,17 తేదీలలో జరగనున్న ఆషాడ మాసం బోనాల జాతర ఉత్సవాలు సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశామని ఏసిపి రుద్రభాస్కర్ తెలిపారు. చార్మినార్ ఏసిపి రుద్ర భాస్కర్ గురువారం 'ప్రభాతవార్త'తో మాట్లాడుతూ పాతబస్తీలో ఆదివారం బోనాలు జాతర జరగనున్నాయని, అదేవిధంగా సోమవారం మధ్యాహ్నం ఉమ్మడి దేవాలయాల ఊరేగింపు కమిటి ఆధ్వర్యంలో శాలిబండ, చార్మినార్, గుల్జారాహౌస్, చార్‌కమాన్, మదీనా ప్రాంతాలు మీదుగా నయాపుల్ ఢిల్లీ దర్వాజ వరకు జరగనున్న అమ్మవారి ఘటాలు ఊరేగింపు నేపథ్యంలో గట్టి బందోబస్తును ఏర్పాటుచేయటం జరిగిందన్నారు. చార్మినార్, హుస్సేనీ ఆలం, కామాటిపుర పోలీస్ స్టేషన్ల పరిధులలో ఉన్న దేవాలయాలు వద్ద పోలీసులు కాపల ఉంటున్నారని, ప్రజలు భక్తి శ్రద్దలతో ఉత్సవాలను జరుపుకుని, నియమ నిబంధనలు పాటించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

### అడిక్‌మెట్‌లో ఎమ్మెల్యే పాదయాత్ర

**చిక్కడపల్లి, జూలై 13ప్రభాతవార్త:** అడిక్‌మెట్ డివిజన్‌లోని దయానంద్ నగర్‌తో పాటు వివిధ ప్రాంతాలను సమస్యలను అడిగి తెలుసుకునేందుకు ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ గురువారం బిఆర్ఎస్ యువనేత ముఠా జైసింహాతో కలిసి పాదయాత్ర నిర్వహించారు.పాదయాత్రలో వాటర్ బోర్డు డీజీఎం మోహన్‌రాజ్, సన్నీలతో కలిసి పర్యటించారు. డివిజన్ పరిదిలోని ఆయా ప్రాంతాలలో ఇండ్లలోకి వస్తున్న డ్రైనేజీ నీరు రాకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే ముఠాగోపాల్ వివరించారు. డ్రైనేజీ నీటి సమస్యకు శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకుంటానన్నారు. ఎమ్మెల్యే వెంట బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, కొండపల్లి మాధవ్, నేతా శ్రీనివాస్,సురేందర్, అస్లామ్, ఎంవి.జనార్దన్ పాల్గొన్నారు.

# 15న బిసిల రాజకీయ ప్లీనరీ సమావేశాలు



బిసిల రాజకీయ ప్లీనరీ వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న గొడుగు మహేష్‌యాదవ్ తదితరులు

**తార్నాక, జూలై 13 ప్రభాతవార్త:** బిసిలకు రాజ్యాధికారమే లక్ష్యంగా హైదరాబాద్‌లో ఈ నెల 15న రాజకీయ ప్లీనరీ సమావేశాలను నిర్వహించనున్నట్లు బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గొడుగు మహేష్‌యాదవ్ పేర్కొన్నారు. గురువారం ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ వద్ద బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 15న నిర్వహించనున్న బీసీల రాజికాయ ప్లీనరీకి సంబంధించి రూపొందించిన వాల్‌పోస్టర్‌ను గొడుగు మహేష్‌యాదవ్, విద్యార్థి నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మహేష్‌యాదవ్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో బీసీలు రాజకీయంగాఅనుసరించాల్సిన విధానంపై చర్చించనున్నట్లు చెప్పారు. ఎల్బీనగర్‌లోని కేబీఆర్ కన్వెన్షన్ హాల్లో నిర్వహించనున్న ఈసభకు 10 వేల మంది హాజరయ్యేలా కృషి చేస్తున్నామన్నారు. ఎన్నికల్లో బీసీలకు అన్ని రాజకీయ పార్టీలు జనాభాకు అనుగుణంగా సీట్లను కేటాయించాలని కోరారు. బీసీలు ఇప్పటికైనా రాయితీలకు రాజీ పడకుండా రాజ్యాధికారమే లక్ష్యంగా ముందుకు వెళ్లాలని, బీసీలను మోసం చేసే రాజకీయపార్టీలను ఎండగట్టేందుకు, బీసీలో రాజకీయ చైతన్యం నింపేందుకే ఈ ప్లీనరీని ఏర్పాటు చేస్తున్నామని మహేష్‌యాదవ్ పేర్కొన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా నేడు సంక్షేమ హాస్టళ్లన్నీ సంక్షోభంలోనూ, గురుకులాలు అద్దె భవనాల్లో కొట్టుమిట్టాడతున్నాయన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి గురుకులాల స్కూళ్లకు సొంత భవనాలు నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లను, ఫీజు రియంబర్స్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాజకీయ పార్టీలకు అతీతంగా నిర్వహించనున్న ఈ ప్లీనరీని విజయవంతం చేసేందుకు కదలి రావాలని కోరారు. కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం ప్రధాన కార్యదర్శి సదావారి సాయితేజ, బీసి విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి రాజేష్, నరేష్, సురేష్, రవి, సందీప్, వెంకట్, నవ్య పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎడ్ల సుధాకర్‌రెడ్డి

### కిషన్‌రెడ్డి అవగాహన లేకుండా విమర్శలు చేయడం తగదు

**హైదరాబాద్, జూలై 13 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనలను పట్టించుకోకుండా కావాలనే కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని, ఇలాంటి వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరమని బిఆర్ఎస్ పార్టీ అంబర్‌పేట ఇన్‌చార్జి ఎడ్ల సుధాకర్‌రెడ్డి చెప్పారు. గురువారం చే నెంబరులోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముస్లిం గ్రేవి యార్డ్ వద్ద బ్రిడ్జి నిరా ్మణానికి సంబంధించిన డిజైన్ మారుస్తూ కేంద్ర ప్రభుత్వ అనుమతి కోసం అధికారులకు పంపించామన్నారు. దీనికి సంబంధించిన అనుమతులు కేంద్ర ప్రభుత్వం వద్దనే పెండింగ్‌లో ఉన్నాయని ఆరోపించారు. ఈ విషయం తెలియక కిషన్‌రెడ్డి బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారని ఇది సరైన పద్దతి కాదన్నారు. ఇప్పటికైన కేంద్ర ప్రభుత్వం గ్రేవి యార్డ్‌ను తొలగించకుండా మార్పులు, చేర్పులను అంగీకరించి ప్లైవర్ బ్రిడ్జి పనులు చేపట్టి త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో మాజీ కార్పొరేటర్లు పులి జగన్, విజితారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ఐశ్వర్య బి-హబ్‌ను ప్రారంభించిన మంత్రి నిరంజన్‌రెడ్డి

**దుండిగల్, జూలై 13 ప్రభాతవార్త :** దుండిగల్ మున్సిపాలిటీ పరిధి మల్లంపేటలోని కెవిఆర్‌కాలనీలో మమతారెడ్డి నూతనంగా ఏర్పాటు చేసిన ఐశ్వర్య బి-హబ్‌ను గురువారం వ్యవసాయ శాఖమంత్రి నిరంజన్‌రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రభుత్వవిప్, మేడ్చల్ బిఆర్ఎస్ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నాణ్యమైన సేవలందించి ప్రజల మన్నలను పొందాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ క్రిష్ణవేణిక్రిష్ణ, కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, డివిజన్ అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

### హిమాయత్‌నగర్ డివిజన్‌లో ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలి



మాట్లాడుతున్న మహాలక్ష్మీరామన్‌గౌడ్

**హైదరాబాద్, జూలై 13 ప్రభాతవార్త:** హిమాయత్‌నగర్ డివిజన్‌లోని పలు చౌరస్తాలలో రోజు, రోజుకు ట్రాఫీక్ సమస్య పెరిగిపోతున్నదని, దీన్ని వెంటనే నివారించాలని డివిజన్ కార్పొరేటర్ జి.మహాలక్ష్మీరామన్‌గౌడ్ ట్రాఫీక్ పోలీసులను డిమాండ్ చేశారు. ముఖ్యంగా హిమాయత్‌నగర్ స్ట్రీట్ నెంబరు 1 నుంచి 14వరకు, వైఎంసిఎ, నారాయణగూడ చౌరస్తా, కింగ్‌కోఠి తదితర ప్రాంతాలు, చౌరస్తాలలో రోజు ట్రాఫీక్ పెరిగిపోతున్నదని దీంతో ఎంతో కాలం, ఇందనం వృదా అవుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. పెద్ద పెద్ద వ్యాపార సంస్థల ఎదుట వాహనదారులు ఎంతసేపు వాహనాలు ఉంచినా పోలీసులు పట్టించుకోవడం లేదని, అక్కడే ట్రాఫీక్‌కు అంతరాయం ఏర్పడుతున్నదని, చిన్న, చిన్న వ్యాపారులు ఫుట్‌పాత్‌లపై వ్యాపారం పెట్టుకుని జీవనం కొనసాగిస్తుంటే పోలీసులు వారిని వేధింపులకు గురిచేస్తున్నారని ఆమె ఆరోపించారు. తక్షణమే ఉన్నతాధికారులు జోక్యం చేసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు నారాయణగూడ ట్రాఫీక్ పోలీస్ స్టేషన్‌లో ఆమె ఫిర్యాదు చేశారు.

### గ్రూప్-2పై అవగాహన సదస్సు

**చిక్కడపల్లి, జూలై 13 ప్రభాతవార్త:** గ్రూప్-2 పరీక్షలకు సన్నద్దమవుతున్న అభ్యర్థుల కోసం అమిగోస్ ట్వెంటిఫస్ట్ సెంచరీ ఐఎఎస్ అకాడమి ఆధ్వర్యంలో ఎపిపిఎస్‌సి న్యూ సిలబస్ వర్క్‌షాప్, ప్రిలిమ్స్ ఫ్రీ మాక్ టెస్ట్ జూలై 16న ఉచిత అవగాహన సదస్సు నిర్వహించబోతున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఇతర వివరాలకు 91333237733 ద్వారా ఇతర వివరాలు పొందవచ్చన్నారు. ఉదయం 9 గంటలకు ఈ సదస్సు అశోకనగర్‌లోని అకాడమి ఆవరణలో జరుగుతుందని, ఈ సదస్సులో నూతన సిలబస్, ప్రిపరేషన్ స్ట్రాటజీ, నోట్స్ మేకింగ్, సమయపాలన తదితర అంశాలపై సీనియర్ అధ్యాపకులచే అవగాహన కల్పించబడుతుందని, గ్రూప్-2 రాష్ట్రస్థాయి మాక్ పరీక్ష నిర్వహించబోతున్నామని, ఈ ఎగ్జామ్ ఆన్‌లైన్,ఆఫ్‌లైన్ నిర్వహించబడునని వివరించారు.

### కంటోన్మెంట్ బోర్డు ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

సిఈఓ మధుకర్ నాయక్

**కంటోన్మెంట్, జూలై 13 ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్న సికింద్రాబాద్ కటోన్మెంట్‌బోర్డులో పనిచేస్తున్న ఉద్యోగులకు,కార్మికులకు భద్రత, సర్వీస్ ప్రొటక్షన్ కల్పించాలని, బోర్డు ఉద్యోగులకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని కంటోన్మెంట్ బోర్డు ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు పరశరామ్, ప్రధాన కార్యదర్శి ఆకుల మహేందర్‌లు డిమాండ్ చేశారు. ఆల్ ఇండియా కంటోన్మెంట్ బోర్డు ఎంప్లాయిస్ ఫెడరేషన్ పిలుపుమేరకు గురువారం సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు కార్యాలయ ప్రాంగణంలో బోర్డు ఉద్యోగులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బోర్డు ఉద్యోగులకు భద్రత కల్పించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని న్యాయం ఉద్యోగులకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కంటోన్మెంట్ బోర్డును గ్రేటర్‌లో విలీనం చేస్తే బోర్డు ఉద్యోగుల సలహాలు, సూచనలు తీసుకొని వారి డిమాండ్స్‌ను అమలు చేసేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. దేశంలోని 62 కంటోన్మెంట్ బోర్డు ఉద్యోగుల హక్కుల పరిరక్షణ, సర్వీస్, ప్రొటక్షన్ల అమలు పరిష్కారంపై రక్షణ శాఖ ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా కంటోన్మెంట్ బోర్డు ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి పరిష్కారంపై తయారు చేసిన నివేదికను బోర్డు సిఈఓ మధుకర్ నాయక్, బోర్డు సభ్యుడు రామక్రిష్ణలకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంటోన్మెంట్ బోర్డుఉద్యోగుల న్యాయమైన కోర్కెల సాధన అమలుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బోర్డు ఇంజనీర్లు గోపాల క్రిష్ణదాస్, బాలక్రిష్ణ, ఉమా శంకర్, డాక్టర్ రామక్రిష్ణ, డాక్టర్ సత్యశీల్, రెవెన్యూ సూపరిండెంట్ నరిసింగ్‌రావ్, టాక్స్ సూపరిండెంట్ రమణ, ఇంజనీర్లు నరిసింహ్మ, చిరంజీవి, శేఖర్, సంతోష్, పుస్పెందర్ తదితరులు పాల్గొన్నారు.

### కార్యకర్తల కుటుంబాలకు అండగా బిఆర్ఎస్ : ఎమ్మెల్యే వివేకానంద్

**దుండిగల్, జూలై 13 ప్రభాతవార్త :** దుండిగల్ మున్సిపాలిటీ పరిధి బహదూర్‌పల్లి 15వార్డు శ్రీరామ్‌నగర్‌కాలనీకి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త సదానందం(38) ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. మృతుడికి బిఆర్ఎస్ సభ్యత్వం పొంది ఉండడంతో పార్టీ నుండి మంజూరైన రూ,2లక్షల రూపాయల ప్రమాద భీమా చెక్కును గురువారం ఎమ్మెల్యే వివేకానంద్ మృతుని నివాసానికి వెళ్ళి కుటుంబసభ్యులకు అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్యకర్తలకు అండగా ఉండి వారి కుటుంబాలకు భరోసా కల్పించే ఏకైక పార్టీ బిఆర్ఎస్ అన్నారు. బిఆర్ఎస్ సభ్యత్వం పొందిన ప్రతి వ్యక్తి కుటుంబానికి సిఎం కెసిఆర్ అండగా నిలిచారన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ భరత్‌కుమార్, నాయకులు పాల్గొన్నారు.

### మెడికల్ ఉద్యోగుల డిమాండ్లను తక్షణమే అమలు చేయాలి

టిజిఎంఇ యూనియన్

**సైఫాబాద్, జూలై 13 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని వైద్య ఉద్యోగుల డిమాండ్లను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని తెలంగాణ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ (ఏఐటియుసి) రాష్ట్ర కార్యవర్గ సమావేశం డిమాండ్ చేసింది. గురువారం సత్యనారాయణరెడ్డి భవన్‌లో యూనియన్ అధ్యక్షుడు సత్యనారాయణరెడ్డి అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సమావేశం పలు డిమాండ్లను అమలు చేయాలని కోరుతూ ఏకగ్రీవంగా తీర్మానం అమోదించింది. వైద్య ఉద్యోగులకు పిఆర్‌సిని వెంటనే అమలు చేయాలని, తెలంగాణ వైద్య విధాన పరిషత్ ఉద్యోగులకు ట్రెజరీ ద్వారా వేతనాలు చెల్లించాలని, 317 జివొను టివివిపిలో త్వరగా అమలు చేసి ప్రమోషన్ ప్రక్రియను కొనసాగించాలని, డైరెక్టర్ మెడికల్ ఎడ్యుకేషన్, డైరెక్టర్ హెల్త్‌లో మాదిరిగానే టివివిపిలోనూ ప్రభుత్వ కా ంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీ కరించాలని, అర్హత కలిగిన ఉద్యోగులకు ఇన్ సర్వీస్ ట్రైనింగ్ ఇవ్వాలని, ఇఎస్ఐ పరిధిలోని జివొ నెంబరు 126ను సవరించాలని, ప్రభుత్వం ప్రకటించిన నర్సింగ్ సిబ్బంది హోదాను నర్సింగ్ ఆఫీసర్‌గా మార్చాలని, గత పిఆర్‌సికి సంబంధించి ప్రభుత్వం కొన్ని అదనపు అలవెన్స్‌ల జివొలను విడుదల చేసినప్పటికి ఎంఎన్‌ఓలకు అడిషినల్ హెచ్ఆర్ఎను తక్షణమే అమలు చేయాలని సమావేశం డిమాండ్ చేసింది. లేని పక్షంలో రాన్న రోజుల్లో భవిష్యత్తు కార్యక్రమాన్ని త్వరలో ప్రకటిస్తామని, ఇందుకు ఉద్యోగులంతా సిద్ధంగా ఉండాలని సమావేశం ప్రకటించింది. ఈ సమావేశంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి ఇందిరాశ్రీలక్ష్మి, కార్యనిర్వాహక అధ్యక్షుడు వి.వేణుకుమార్, కోశాదికారి శాంత్‌కుమార్, నాయకులు శ్రీనివాస్‌చారి, నర్సయ్య, యాదయ్య , ఎంసిఎస్ రాజు, మధుసూధన్‌రెడ్డి, కె.వీరేశ్‌బాబు, ఆర్.జగన్‌మోహన్‌రావు, ఎన్.శ్రీనివాస్, సరస్వతి, అమృతరావు తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా ఇటీవల క్యాన్సర్ ఆసుపత్రిలో పదవి విరమణ చేసిన యాదయ్యను యూనియన్ నాయకులు ఘనంగా సత్కరించారు.



మాట్లాడుతున్న సత్యనారాయణరెడ్డి



సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

### పేదలకు వరం సిఎం రిలీఫ్‌ఫండ్ : ఎమ్మెల్యే

**హైదరాబాద్, జూలై 13, ప్రభాతవార్త:** సిఎం రిలీఫ్‌ఫండ్ నిరుపేదలకు వరం లాంటిదని అంబర్‌పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అన్నారు. గురువారం నియోజకవర్గంలోని 13మంది లబ్దిదారులకు 4,69,500 విలువైన చెక్కులను పంపణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సిఎం కెసిఆర్, పేదలపాలిట దేవుడిలా అండగా నిలబడి ఉన్నారన్నారు. సిఎం ఒకపక్కన ఆరోగ్య సంబంధిత సేవలు ప్రభుత్వం ద్వారా మెరుగుపరుస్తూనే మరోపక్క పేదల వైద్యానికైన ఖర్చును సిఎం రిలీఫ్‌ఫండ్ ద్వారా అందించి వారికి ఆర్థిక చేయూతనిస్తున్నారని తెలిపారు. ఈకార్యక్రమంలో లబ్ధిదారులతోపాటు పలువురు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

### సివిల్స్ అభ్యర్థులకు పరీక్షా విధానంపై అవగాహన తరగతులు

**చిక్కడపల్లి, జూలై 13 ప్రభాతవార్త:** ఇండియన్ సివిల్ సర్వీసెస్ పరీక్షలను ప్రవేశపెట్టి 170 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా 17 నుంచి 23వ తేదీ వరకు 7 రోజుల పాటు 'సివిల్స్ పరీక్షా విధానం'పై ఉచిత అవగాహన తరగతులను నిర్వహించబోతున్నట్లు కెపి సర్ యూపీఎస్‌సీ యూనివర్స్ చైర్మన్ పి.కృష్ణప్రదీప్ వివరించారు. ఇతర వివరాలకు 9392957733 ద్వారా ఇతర వివరాలు పొందవచ్చన్నారు. గత 20 సంవత్సరాలుగా పోటీ పరీక్షలకు శిక్షణ ఇస్తున్న తమ సంస్థ సామాజిక బాధ్యతగా రెండు తెలుగు రాష్ట్రాల నుంచి అత్యదధిక సంఖ్యలో సివిల్స్ పరీక్షల్లో విజయం సాధించాలనే లక్ష్యంతో ఈ తరగతులు నిర్వహిస్తున్నామని, ప్రతి రోజు సీనియర్ అధ్యాపకుల ఆధ్వర్యంలో జనరల్ ఎస్సే, ఆప్షనల్ ఎంపిక, ఎథిక్స్, సెల్ఫ్ ప్రిపరేషన్, పర్సనాలిటీ టెస్ట్ తదితర అంశాలపై సమగ్ర అవగాహన కల్పించడం జరుగుతుందని, అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవచ్చు.

### 86 వసంతాల తెలుగు సినిమా గ్రంథ రచయితకు సన్మానం

**చిక్కడపల్లి, జూలై 13 ప్రభాతవార్త:** 86 వసంతాల తెలుగు సినిమా గ్రంథ రచయిత, సంస్కృతిరత్న డాక్టర్ ధర్మారావుకు అరుదైన గౌరవం లభించింది. ప్రపంచ అగ్ర సాంస్కృతిక సంస్థ(తానా) 23వ మహాసభల సందర్భంగా ఘనంగా సత్కరించి అభినందించే కార్యక్రమం అమెరికాలో జరిగింది. అమెరికా తెలుగుప్రముఖులు డాక్టర్ తోటకూర ప్రసాద్ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ దేశాల నుంచి సాహితీవేత్తలు, ప్రముఖుల సమక్షంలో ధర్మారావును సత్కరించారు. కాగా 'సిరివెన్నెల సమగ్ర సాహిత్య సమాలోచన' కార్యక్రమంలో ధర్మారావును 'తానా' ఫౌండేషన్ అధ్యక్షుడు డాక్టర్ బండ్ల హనుమయ్య, 'తానా' పూర్వ అధ్యక్షుడు డాక్టర్ జంపాల చౌదరిలు ధర్మారావును సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఇటీక్లా అమెరికా సంధానకర్త కెఎస్.మూర్తి కూడా పాల్గొన్నారు.

### సిఎం కెసిఆర్‌కు బిసిలు రుణపడి ఉంటారు

-ఎంబిసి జాతీయ కన్వీనర్ కొండూరు సత్యనారాయణ

**చిక్కడపల్లి, జూలై 12 ప్రభాతవార్త:** కులవృత్తులకు రూ.లక్ష ఆర్థిక సహాయం కోసం సిఎం కెసిఆర్ ఆదేశాలతో రూ. 400 కోట్లు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ విడుదల చేయడం చారిత్రాత్మకమైన నిర్ణయమని ఎంబిసి జాతీయ కన్వీనర్ కొండూరు సత్యనారాయణ అన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా 100 శాతం సబ్సిడీతో బీసీ కులవృత్తులను ఆదుకోవాలనే ఉద్దేశంతో సిఎం కెసిఆర్ ప్రభుత్వం కృషి ఉందని, ఇందులో భాగంగానే ప్రతి నెల 15న నియోజకవర్గాలవారీగా బీసీ కులవృత్తిదారులకు, చేతివృత్తిదారులకు, ఎంబీసీ కులాలు, సంచారజాతుల వారికి ప్రాధాన్యత క్రమంలో చెక్కుల పంపిణీకోసం ఈ మొత్తాన్ని విడుదల చేయడం అభినందనీయమన్నారు. ఈ బృహత్తర కార్యక్రమం తీసుకున్న సిఎం కెసిఆర్‌కు బీసీలు రుణపడి ఉంటారని అన్నారు.

### బోనాల పండుగ ఏర్పాట్లను పరిశీలించిన కార్పొరేటర్

**చిక్కడపల్లి, జూలై 13 ప్రభాతవార్త:** ఆషాడ బోనాల జాతర సందర్భంగా గాంధీనగర్ డివిజన్ పరిధిలోని అమ్మవార్ల దేవాలయం వద్ద జిహెచ్ఎంసి ద్వారా నిర్వహిస్తున్న ఏర్పాట్లను గురువారం స్థానిక కార్పొరేటర్ ఎ.పావనీ వినయకుమార్ పర్యవేక్షించారు. ఆలయాలవద్ద విద్యుత్తు దీపాల ఏర్పాటు, దేవాలయాల వద్ద గుంతలు లేకుండా రోడ్డు ప్యార్ వర్క్ పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. డివిజన్‌లోని 34 అమ్మవారి దేవాలయాల వద్ద సుమారు 500వరకు ఎల్ఈడీ లైట్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అవే కాకుండా పలు దేవాలయాల వినతిమేరకు లైట్ల సంఖ్యను పెంచి అవసరమున్నచోట అమర్చే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో బిజెవైఎం పూర్వ జిల్లా అధ్యక్షుడు ఎ.వినయకుమార్, నేతలు రఘుయాదవ్, సత్యేందర్, సాయికుమార్, ఆనంద్‌రావు, బస్తీవాసులు, చెన్నయనయ, శివ,సాయి వెంకట్, వసంత, భవానీ, చంద్రకళ, లక్ష్మీ భాయ్, ఎలక్ట్రికల్ సిబ్బంది రాజు, నాయక్ తదితరులు పాల్గొన్నారు.

### వేర్వేరు రోడ్డు ప్రమాదంలో ఇద్దరు దుర్మరణం

**పేట్‌బషీరాబాద్, జూలై 13 ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదంలో వృద్ధురాలు మృతిచెందిన సంఘటన పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధి లో గురువారం జరిగింది. వివరాల్లోకి వెళితే... మేడ్చల్ జిల్లాకు చెందిన ఎం. సుబ్బమ్మ భర్త సిద్ధ లింగయ్యాస్వామితో ద్విచక్రవాహనం (టీఎస్07 డబ్ల్యూ 4426)పై సికింద్రాబాద్ యశోద ఆసుపత్రికి చికిత్స నిమిత్తం వెళ్లారు. ఆసుపత్రి నుంచి ఇంటికి వెళ్తుండగా దూలపల్లి మార్గమధ్యంలోకి రాగానే కాంక్రీట్ రెడీమిక్స్ వాహనం(టీఎస్08యూహెచ్ 9193) అతివేగంగా వచ్చి ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో భార్య సుబ్బమ్మ రెడీమిక్స్ వాహ నం కిందపడి తలకు తీవ్రగాయాలతో అక్కడికక్కడే మృతిచెందగా భర్త సిద్దలింగయ్యకు స్వల్ప గాయాలయ్యాయి. రెడీమిక్స్ వాహనాన్ని నిర్లక్ష్యంగా నడిపి తన భార్య మృతికి కారణమైన డ్రైవర్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సిద్దలింగయ్యస్వామి పేట్‌బషీరాబాద్ పోలీసు లకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

**మరో వ్యక్తి...**

**పేట్‌బషీరాబాద్, జూలై 13 ప్రభాతవార్త:** అతివేగంగా వచ్చిన కంటైనర్ వాహనం ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టడంతో ఓ వ్యక్తి మృతిచెందిన సంఘటన గురువారం పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే...పేట్‌బషీరాబాద్ ఎన్‌సీఎల్ కాలనీకి చెందిన ఎం.వెంకటరాజు ద్విచక్రవాహనం(టీఎస్08హెచ్ఎం352)పై సుచిత్ర నుంచి మేడ్చల్ వైపు వెళ్తుండగా గుండ్లపోచంపల్లి వద్దకు చేరుకోగానే మేడ్చల్ నుంచి సుచిత్ర వైపు వెళ్తున్న కంటైనర్ వాహనం(హెచ్ఆర్38యూ2016) వేగంగా వచ్చి ఢీకొట్టింది. ప్రమాదంలో వెంకటరాజు కిందపడడంతో తలకు తీవ్రగాయాలై రక్తస్రావంతో అక్కడికక్కడే మృతిచెందాడు. తన తండ్రి మృతికి కారణమైన కంటైనర్ డ్రైవర్‌పై చర్యలు తీసుకోవాలని మృతుడి కుమారుడు శివసందీప్ పేట్‌బషీరాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

### రాయలసీమ ఎక్స్‌ప్రెస్ రైలు ఢీకొని వృద్ధుడు మృతి

**నాంపల్లి, జూలై 13 ప్రభాతవార్త :** హైదరాబాద్ (నాంపల్లి) జీఆర్‌పి పరిధిలోని హఫీజ్‌పేట చందానగర్ రైల్వేస్టేషన్ల మధ్య రాయలసీమ ఎక్స్‌ప్రెస్ రైలుఢీకొని ఒక వృద్ధుడు మరణించిన ఉదంతం చోటుచేసుకుంది. హైదరాబాద్ జీఆర్‌పి హెడ్‌కానిస్టేబుల్ శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం బుధవారం రాత్రి 9.10గంటల సమయంలో హఫీజ్‌పేట చందానగర్ రైల్వేస్టేషన్ల మధ్య కిలోమీటరు నంబరు 164/7-5 వద్ద అప్‌లైన్‌లో వేగం వస్తున్న 12794 రాయలసీమ ఎక్స్‌ప్రెస్ రైలును గమనించకుండా పట్టాలు దాటుతుండగా ఆ రైలుఢీకొని తీవ్రగాయాలతో అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడి వయస్సు 50-55. ఎత్తు 5.6 అడుగులు. కోలముఖం. నలుపు తెలుపు జుట్టు. ఎడమచేతిమీద పుట్టుమచ్చ ఉంది. మృతుడు నీలంరంగు ఫుల్‌షర్టు, తెల్లబనియన్, బూడిదరంగు ఫుల్‌డ్రాయర్, లేత బూడిదరంగు ప్యాంటు ధరించి ఉన్నాడు. లోకోపైలట్ ఇచ్చిన సమాచారం మేరకు దుర్ఘటన స్థలానికి వెళ్లి మృతుడి శవానికి పంచనామాచేసి ప్రభుత్వ ఉస్మానియా ఆస్పత్రికి తరలించి పోస్టుమార్టం అనంతరం మార్చురీలో భద్రపరిచినట్లు, మృతుడి సంబంధీకులు ఎవరైనా ఉంటే జీఆర్‌పి నాంపల్లి హైదరాబాద్ ఫోన్ నంబరు 040-23202238, హెడ్‌కానిస్టేబుల్ శ్రీనివాస్ మొబైల్ నంబరు 9848816334లో సంప్రదించవచ్చునని తెలిపారు.

# 59జీఓ బాధితులకు అండగా ఉంటాం



తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న కాంగ్రెస్ శ్రేణులు

**జీడిమెట్ల, జూలై 13 ప్రభాతవార్త:** 59 జీఓ బాధితులకు అండగా గురువారం మాజీ ఎంపీపీ, టీపీసీసీ ప్రతినిధి కొలన్ హన్మంతరెడ్డి కుత్బుల్లాపూర్ తహసీల్దార్ కార్యాలయం వద్ద కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్‌కు డిమాండ్ నోటీసులను ఉపసంహరించుకోవాలని, నామమాత్రపు రుసుముతో పేదల ఇళ్లను క్రమబద్ధీకరించాలని వినతి పత్రం అందజేశారు. అనంతరం హన్మంతరెడ్డి మాట్లాడుతూ రెవెన్యూ అధికారులు లక్షల రూపాయలు చెల్లించాలని పేదలకు నోటీలసు ఇవ్వడమే కాకుండా రుసుము చెల్లించకుంటే ఇండ్లను కూల్చివేస్తామని బెదిరింపులకు పాల్పడడం సమంజసం కాదన్నారు. ఏళ్ళ తరబడి పన్నులు కడుతూ నివాసం ఉంటున్న పేదల ఇళ్ళు కూల్చడానికి ఎమ్మార్వోకి హక్కు ఎవరిచ్చారని మండిపడ్డారు. ప్రభుత్వ భూములు కబ్జా చేసి అక్రమంగా నిర్మాణాలుచేపట్టిన వారిపై చర్యలు తీసుకోలేని అధికారులు పేదల ఇళ్ళను ఎలా కూల్చివేస్తారని ప్రశ్నించారు.ఇప్పటికైనా అధికారులు నామమాత్రపు రుసుముతో పేదల ఇళ్లను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రవణ్‌కుమార్, డా. జేమ్స్, ఐలయ్యగౌడ్, సంజీవరెడ్డి, జెస్సీపల్, జాకీర్‌పాషా, గణేష్, రజాక్, దినేష్, నిఖిల్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, కొలన్ రాజశేఖర్‌రెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, జీతయ్య, లక్ష్మణ్, గోపాల్, యాదమ్మ, కౌసల్య, లలిత, కుమారి, సరిత తదితరులు పాల్గొన్నారు.



కుట్టుమిషన్ శిక్షణా కేంద్రంలో మహిళలు

## మహిళా సాధికారతకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**హైదరాబాద్, జూలై 13, ప్రభాతవార్త:** మహిళలు, యువతులు సాధికారత సాధించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జీఎస్‌పిఎఎన్ఎన్ టెక్నాలజీ సిఓఓ మోహిత్ మాలిక్ అన్నారు. తమ సిఎస్ఆర్ సామాజిక బాధ్యతలో భాగంగా సికింద్రాబాద్ చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన నిరుపేద మహిళలు, యువతకు శిక్షణ ఇవ్వడానికి గురువారం మైలాలీలో నైపుణ్యాభివృద్ధి కేంద్రాన్ని ,సెట్విన్ మేనేజింగ్ డైరెక్టర్ వేణుగోపాల్‌రావు తదతరులతో కలిసి ప్రారంభించారు. ఈకేంద్రంలో ఫ్యాషన్ డిజైనింగ్, మెహందీ డిజైనింగ్, బ్యాగ్ మేకింగ్, బ్యూటీషియన్ కోర్సులు, హెయిర్ డ్రెస్సింగ్ తదితర కీలకమైన జీవనోపాధి నైపుణ్యాలపై మహిళలకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. అలాగే ఎంఎస్ ఆఫీస్, కంప్యూటర్ హార్డ్‌వేర్, నెట్‌వరినకంగ్, కంప్యూటర్ ఆధారిత అకౌంటెన్సీ, ట్రావెల్ డెస్క్ మేనేజ్‌మెంట్, గ్రాఫిక్ డిజైనింగ్ వంటి వివిధ ఉపాధి ఆధారిత సంకేతిక సేవలను ఈకేంద్రం శిక్షణ ఇస్తుందన్నారు. భారతదేశంలోని పేద జనాభా శక్తి సామర్థ్యాలను వెలికి తీయాలని ,నైపుణ్యాల అంతరాన్ని తగ్గించాలని ,సుస్థిరమైన ఆర్థిక వ్యవస్థలను సృష్టించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో రాము అలూరి, తదితరులు పాల్గొన్నారు.

## ఎయిర్‌పోర్టు మెట్రో రైల్ బిడ్స్ ఫైనల్

### -షార్ట్ లిస్ట్ కంపెనీల్లో ఎల్ అండ్ టి కన్‌స్ట్రక్షన్, ఎస్‌సిసి

**హైదరాబాద్, జూలై 13ప్రభాతవార్త:** నగరంలో ఎయిర్‌పోర్టు రైల్ బిడ్స్ ఫైనల్ అయ్యాయి. ఎయిర్‌పోర్టు మెట్రోరైలు ఏర్పాటుకు వచ్చిన బిడ్స్‌లో రెండు కెంపెనీలు షార్ట్‌లిస్ట్‌చేశారు. బిడ్స్ షార్ట్ లిస్ట్ అయిన కంపెనీల్లో ఎల్ అండ్ టి కన్‌స్ట్రక్షన్, ఎస్‌సిసిలున్నాయి. పనితీరు, అనుభవం ఆధారంగా త్వరలో ఒక కంపెనీని ఫైనల్ చేస్తామని మెట్రోరైల్ ఎండి ఎన్‌విఎస్.రెడ్డి స్పష్టం చేశారు. కాగా రూ.5,688కోట్లతో 31 కిలోమీటర్ల మేర ఎయిర్‌పోర్టు మెట్రోరైల్ ఏర్పాటు చేయడానికి తెలంగాణ ప్రభుత్వం నడుం బిగించింది. దీనిలో భాగంగా మెట్రోరైల్ ఏర్పాటు కోసం హైదరాబాద్ ఎయిర్‌పోర్టు మెట్రో లిమిటెడ్ ఏర్పాటు చేశారు. విమానాశ్రయ మెట్రో కారిడార్‌కు సమీపంలో అనేక వాణిజ్య, బహుళ అంతస్తుల భవనాల నిర్మాణం పెద్దఎత్తున జరుగుతోంది. దాంతోపాటు శివార్లలో మధ్యతరగతి వారికోసం తక్కువ ఖర్చుతో నివాస ప్రాంతాలను అభివృద్ధి చేసి అన్ని తరగతులవారు ఎయిర్‌పోర్టు మెట్రోరైల్ ద్వారా గమ్యస్థానాలను చేరుకొనేలా చర్యలు తీసుకుంటున్నారు. అవసరమైతే నాలుగు అదనపు స్టేషన్‌ల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేసే అవకాశం ఉంది.

## భారత్‌లో యూసీసీని తిరస్కరించండి

### -హైకోర్టు పూర్వ న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్

**చిక్కడపల్లి, జూలై 13 ప్రభాతవార్త:** దేశంలో యూనివర్సల్ కామన్ సివిల్ కోడ్(యూసీసీ)ని తిరస్కరించండి అని హైకోర్టు పూర్వ న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్ పిలుపునిచ్చారు. గురువారం రాత్రి బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో తెలంగాణ ప్రజాసాంస్కృతిక కేంద్రం ఆధ్వర్యంలో 'యూనివర్సల్ సివిల్‌కోడ్'(యుసీసీ) ఎవరి కోసం చర్చావేదిక కార్యక్రమం కేంద్రం అధ్యక్షుడు భూపతి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జస్టిస్ చంద్రకుమార్ మాట్లాడుతూ దేశంలో యూసీసీ అమలు కేవలం ప్రజల భావోద్వేగాలను రెచ్చగొట్టే ఓ పొలిటికల్ స్టంట్ అని అన్నారు. హిందూ, ముస్లింల విభజన కోసమేనన్నారు. ఈ సందర్భంగా సమావేశంలో పలు తీర్మానాలను ఆమోదించారు. ఇండియాలో యూనిఫాం సివిల్ కోడ్(యూసీసీ) అమలు అసాధ్యం అని, తిరస్కరించండి అని తీర్మానించింది. అదే విధంగా ఇది ప్రజల భావోద్వేగాలను రెచ్చగొట్టేలా ఉందని సమావేశం అభిప్రాయపడింది. ఈ సమావేశంలో మొత్కూరి నరహరి, జి.రాములు, ఇంద్రవెల్లి రమేష్, బి.సాంబశివరావు(మానవ వికాస వేదిక), జీవన్‌రావు, అరసం సుదర్శన్, అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.

### కేంద్ర ప్రభుత్వ నిధులతోనే

## కంటోన్మెంట్ బోర్డు అభివృద్ధి జరుగుతుంది : రామక్రిష్ణ

**కంటోన్మెంట్, జూలై 13 ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్న కంటోన్మెంట్ బోర్డు ప్రాంతాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టడం లేదని, కేంద్ర ప్రభుత్వ నిధులతోనే బోర్డు ప్రాంతాల అభివృద్ధి జరుగుతుందని సివిలియన్ నామినేటెడ్ మెంబర్ జె.రామక్రిష్ణ తెలిపారు. గురువారం బోర్డు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్.ఎన్.డి.పి.నిధులతో కంటోన్మెంట్ బోర్డుకు రూ.30 కోట్లు నిధులు మంజూరైయ్యాయని బిఆర్ఎస్ ఇన్‌ఛార్జి మంత్రి రాజశేఖర్ రెడ్డి ప్రకటించడం హస్యాస్పదంగా ఉందన్నారు. కంటోన్మెంట్ బోర్డు, జిహెచ్ఎంసీలపై అవగాహన లేకుండా రాజశేఖర్ రెడ్డి వాఖ్యలు చేశారన్నారు. గ్రేటర్ పరిధిలోని కూకట్‌పల్లి కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్న కంటోన్మెంట్ బోర్డు సరిహద్దుల్లో ఉన్న డ్రైనేజీ పైపులైన్ నిర్మాణ పనులను కొనసాగించేందుకు కంటోన్మెంట్ బోర్డు ద్వారా ఎన్.ఓసీ జారీ చేయడం జరిగిందన్నారు. అవుట్‌లెట్, ఇన్‌లెట్ కోసం బోర్డు అనుమతికి రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తి చేయడంతో ఎన్‌ఓసీ జారీ చేయడం జరిగిందన్నారు. కంటోన్మె ంట్ బోర్డు అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఒక్కరూపాయి కూడా నిధులు విడుదలు చేయడం లేదని ఆరోపించారు.

## ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలి

**కంటోన్మెంట్, జూలై 13 ప్రభాతవార్త:**

రెజిమెంటల్ బజార్ పరికి బస్తీలో ఉన్న మోండా డివిజన్ వార్డు కార్యాలయాన్ని గురువారం డివిజన్ కార్పోరేటర్ కొంతం దీపిక తనిఖీ చేశారు. రోడ్లు,డ్రైనేజీ, మంచినీరు,విద్యుత్ వంటి సమస్యలు ప్రజల నుంచి రోజుకు ఎన్ని ఫిర్యాదులు వస్తున్నాయని, వాటి పరిష్కారానికి ఆయా విభాగాల అధికారులు ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారని సంబంధిత అధికారులతో చర్చించారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని వార్డు ఇన్‌ఛార్జి గాయత్రి దేవి, జిహెచ్ఎంసి ఇంజనీర్ రవిందర్‌లకు సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కొంతం నరేశ్, వీరవర్ధన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సూసైడ్ స్పాట్‌గా మారుతున్న కేబుల్ బ్రిడ్జి

### దుర్గంచెరువు కేబుల్ బ్రిడ్జిపై నుంచి దూకి మరో యువతి ఆత్మహత్య.. మృతదేహం కోసం గాలింపు చేపట్టిన పోలీసులు

**గచ్చిబౌలి, జూలై 13 ప్రభాతవార్త**

మహనగరానికి మరో ఐకానిక్ స్పాట్‌గా మారుతుందనుకున్న మాదాపూర్ కేబుల్ బ్రిడ్జి సూసైడ్ స్పాట్‌గా మారుతుంది. ప్రారంభించిన మూడేళ్లలోనే పదుల సంఖ్యలో కేబుల్ బ్రిడ్జిపై నుంచి దూకి ఆత్మహత్యలు చేసుకోవడం ఆందోళన కలిగిస్తుంది. సరైన లేక్ పోలీసింగ్ లేకపోవడం, గస్తీ బృందాల పర్యవేక్షణ కొరవడడంతో కేబుల్ బ్రిడ్జి మీద తరచూ ఆత్మహత్యలు చోటుచేసుకుంటున్నాయి. వ్యక్తిగత కారణాలతో మనస్థాపానికి గురవుతున్నవారు ఆత్మహత్య చేసుకునేందుకు కేబుల్ బ్రిడ్జిని వేదికగా చేసుకుంటున్నారు. తాజాగా మరో యువతి కేబుల్ బ్రిడ్జి మీద నుంచి దూకి ఆత్మహత్య చేసుకోవడం స్థానికంగా విషాదాన్ని నింపింది. మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈసంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి...

కర్ణాటక రాష్ట్రం గుల్బర్గా జిల్లా చించోలి పరిధిలోని షాదిపురా గ్రామానికి చెందిన పాయల్(20) నాలుగు నెలల క్రితం నగరానికి వలస వచ్చింది. తన సొంత గ్రామానికి చెందిన భాగ్యశ్రీతో కలిసి జుబ్లిహిల్స్‌లోని రోడ్ నెంబరు 27లో ఓ ఇంట్లో అద్దెకు ఉంటుంది. జుబ్లిహిల్స్‌లోనే ఓ ఇంట్లో ఇంటిమనిషిగా, బేబికేర్ టేకర్‌గా పాయల్ పని చేస్తూ జీవనం సాగిస్తుంది. కాగా గురువారం మాదాపూర్‌లోని డిమార్ట్‌కు వెళ్లివద్దామని చెప్పి తన స్నేహితురాలు భాగ్యశ్రీని తీసుకొని పాయల్ మాదాపూర్‌కు వచ్చింది. డిమార్ట్‌లో కొద్దిసేపు గడిపిన తరువాత సాయంత్రం సమయంలో కేబుల్ బ్రిడ్జిని చూద్దామని భాగ్యశ్రీని తీసుకొని వచ్చింది. కేబుల్ బ్రిడ్జిపై ఇద్దరు నడుచుకుంటూ ఫొటోలు తీయాలని స్నేహితురాలికి చెప్పిన పాయల్ ఒక్కసారిగా కేబుల్ బ్రిడ్జి మీద నుంచి దుర్గం చెరువులో దూకింది. పాయల్‌ను కాపాడేందుకు భాగ్యశ్రీ ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. కేబుల్ బ్రిడ్జి వద్ద దుర్గం చెరువు నీటి లోతు ఎక్కువగా ఉండడంతో దూకిన వెంటనే పాయల్ చెరువులో మునిగిపోయింది. పాయల్ ఇచ్చిన సమాచారంతో సంఘటనా స్థలికి చేరుకున్న లేక్ పోలీసులు, మాదాపూర్ పోలీసులు పాయల్ మృతదేహం కోసం గాలింపు చేపట్టారు. కాగా పాయల్ ఆత్మహత్యకు ప్రేమ వ్యవహారమే కారణమై ఉంటుందని భావిస్తున్నారు. తన ప్రేమ విషయం ఇంట్లో వారు ఒప్పుకోకపోవడంతో ఆత్మహత్య చేసుకోవాలని భావించిన పాయల్ తన స్నేహితురాలిని తీసుకొని కేబుల్ బ్రిడ్జికి వచ్చి ఉంటుందని భావిస్తున్నారు. ఈ మేరకు మాదాపూర్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

**సూసైడ్ స్పాట్‌గా కేబుల్ బ్రిడ్జి...**

నగరానికి మరో విహార కేంద్రంగా, ఐకానిక్ స్పాట్‌గా మారుతుందనుకున్న దుర్గం చెరువు కేబుల్ బ్రిడ్జి సూసైడ్ స్పాట్‌గా మారుతుండడం ఆందోళన కలిగిస్తుంది. కేబుల్ బ్రిడ్జి ప్రారంభించి మూడేళ్లు సైతం పూర్తి కాకముందే 10మందికి పైగా ఈ బ్రిడ్జి మీద నుంచి దూకి ఆత్మహత్య చేసుకున్నా అధికారులు రక్షణ చర్యలు తీసుకోవడంలో, గస్తీ ఏర్పాటు చేయడంలో విఫలమవుతున్నారు. గురువారం పాయల్ బ్రిడ్జి మీద నుంచి దూకిన వెంటనే గస్తీ పోలీసులకు సమాచారం అందించినా కాపాడలేకపోవడం, దుర్గంచెరువులో చేపడుతున్న లేక్ పోలీసింగ్ లొసుగులను తేటతెల్లం చేస్తుంది. గస్తీ వైఫల్యంతో కేబుల్ బ్రిడ్జి మీద తరచుగా ఆత్మహత్యలు చోటుచేసుకుంటున్నాయి. గత రెండు నెలల క్రితం మే 6వ తేదీన సూర్యాపేటకు చెందిన 31 సంవత్సరాల వెంకట నర్సింహారెడ్డి అప్పుల బాధ తాళలేక కేబుల్ బ్రిడ్జి మీదినుంచి దూకి ఆత్మహత్య చేసుకోగా, మూడురోజుల తరువాత నర్సింహారెడ్డి మృతదేహాన్ని దుర్గంచెరువులో నుంచి అధికారులు వెలికితీశారు. సంవత్సరం క్రితం 26 సంవత్సరాల సౌమ్య అనే గృహిణి సైతం అనారోగ్య కారణాలతో కేబుల్ బ్రిడ్జి మీద నుంచి దూకి ఆత్మహత్య చేసుకుంది. అంతకుముందు విశాఖపట్నంకు చెందిన 24 సంవత్సరాల బిలాల్ అనే విద్యార్థి ఉద్యోగం దొరకడం లేదని మనస్థాపానికి గురై కేబుల్ బ్రిడ్జి మీద నుంచి దూకి తనువు చాలించాడు. 2021 అక్టోబరులో సైతం 27 సంవత్సరాల అఖిల్ సాయి తండ్రితో కేబుల్ బ్రిడ్జి మీదకు వాకింగ్‌కు వచ్చి దుర్గం చెరువు నీటిలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. అంతకుముందు 25 సంవత్సరాల సాజిద్ ఖలీల్, 17 సంవత్సరాల మైనర్ బాలుడు నిఖిల్ సాయిలు సైతం కేబుల్ బ్రిడ్జి మీద నుంచి దూకి ప్రాణం తీసుకున్నారు. 2020లో ప్రారంభించిన కేబుల్ బ్రిడ్జి ప్రజలకు అందుబాటులోకి వచ్చి మూడేళ్లు సైతం కాకముందే 10 మందికి పైగా బ్రిడ్జిపై నుంచి దూకి ఆత్మహత్య చేసుకోవడం ఆందోళన కలిగిస్తుంది. కేబుల్ బ్రిడ్జితో పాటు దుర్గం చెరువు వద్ద లేక్ పోలీసింగ్, వాచ్ టవర్‌లు ఆత్మహత్యలను అడ్డుకోలేకపోతున్నాయి. కేబుల్ బ్రిడ్జితో పాటు దుర్గం చెరువు వాకింగ్ ట్రాక్ మొత్తం ఈ-బైక్‌ల ద్వారా మూడు షిఫ్టులలో ముగ్గురు చొప్పున గస్తీ నిర్వహించాల్సి ఉన్నా, గస్తీ తూతూమంత్రంగా కొనసాగుతుందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో పాటు కేబుల్ బ్రిడ్జి మీద నిఘా కోసం ఏర్పాటు చేసిన వాచ్ టవర్ సైతం అలంకార ప్రాయంగా మారింది. గతంలో వాచ్ టవర్ ప్రారంభోత్సవంలో ఓ ఎస్ఐతో పాటు సిబ్బంది ఇక్కడ విధులు నిర్వహిస్తారని పోలీసు అధికారులు ప్రకటించినా, అది కార్యరూపం దాల్చలేదు. జీవితం మీద విరక్తితో, మనస్థాపంతో బాధపడుతున్న వారు ఆత్మహత్య చేసుకునేందుకు కేబుల్ బ్రిడ్జిని వేదికగా చేసుకుంటుండడం ఆందోళన కలిగిస్తుంది. గతంలో హుస్సేన్‌సాగర్ ట్యాంక్‌బండ్ వద్ద సైతం ఆత్మహత్యలు పెరుగడంతో అధికారులు లేక్ పోలీసింగ్‌ను పటిష్టం చేసి, గస్తీని పటిష్టంగా ఏర్పాటు చేయడంతో ట్యాంక్‌బండ్ వద్ద ఆత్మహత్యలు చాలా వరకు తగ్గిపోయాయి. ట్యాంక్‌బండ్ లేక్ పోలీసులు పలువురు ఆత్మహత్య చేసుకునేందుకు యత్నించిన వారిని కాపాడిన సందర్భాలు ఉన్నాయి. కేబుల్ బ్రిడ్జి వద్ద సైతం ఇదే తరహాలో లేక్ పోలీసింగ్‌ను పటిష్టం చేయడంతో పాటు కేబుల్ బ్రిడ్జి మీద నిరంతర రక్షణ చర్యలు, గస్తీ ఏర్పాట్లు చేపట్టి ఆత్మహత్యలను అడ్డుకోవాల్సిన అవసరం ఉంది.



మాదాపూర్ కేబుల్ బ్రిడ్జి

## భార్యను హత్యచేసిన కేసులో వ్యక్తి అరెస్టు

**యూసుఫ్‌గూడ, జూలై 13, ప్రభాతవార్త :** బోరబండ సిఐ రవికుమార్ తెలిపిన వివరాల ప్రకారం గత నెల 27వ తేదిన ఎర్రగడ్డ నట్‌రాజ్ నగర్‌లో గత కొంత కాలంగా మేరాజ్ అహ్మద్(34) అతని భార్య ఫాతిమా(30) వీరికి ముగ్గురు పిల్లలు ఉన్నారు. ఈమెకు గత కొన్ని సంవత్సరాలుగా భర్తతో వేధింపులు ఉన్నాయని వచ్చే బక్రీద్ పండుగ సందర్భంగా ఫాతీమా భర్త మేరాజ్ తల్లి దండ్రులకు డబ్బు పంపించాలనే ఉద్దేశ్యంతో ఇంట్లో ఉన్న 3000రూపాయలు వారికి ఇవ్వాలని భార్యతో చెప్పాడు. ఈవిషయంలో 26వ తేదిన భార్య భర్తల మధ్య రాత్రి వాగ్వాదం జరిగింది. అదేవిధంగా మేరాజ్‌కు గత కొంతకాలంగా భార్య ఫాతిమా ప్రవర్తన పైన అనుమానం ఉంది. భార్యను ఎలాగైనా చంపాలని అదేరోజు అతను పని చేసే మటన్ షాప్ నుంచి కత్తిని తీసుకువచ్చి ఇంట్లో పెట్టుకున్నాడు. దానితో అర్ధరాత్రి సమయంలో పిల్లలు ఇంట్లో పడుకున్నపుడు భార్యను ఆ కత్తితో తలపైన విచక్షణా రహితంగా కొట్టిచంపాడు. అదేరోజు అర్ధరాత్రి ఇంటిగడికి బయట నుంచి గడియ పెట్టి మేరాజ్ ఇంట్లో నుంచి పారిపోయాడు. ఈవిషయంపై ఫాతిమా అక్క నాజ్ని బేగమ్ ఫిర్యాదు మేరకు మర్డర్ చేసిన పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

మేరాజ్ కోసం ప్రత్యేకంగా రెండు టీమ్‌లను రంగంలోకి దించడం జరిగింది. టెక్నికల్ ఎవిడెన్స్ ఆధారంగా అతను ఉత్తర ప్రదేశ్‌లోని తన స్వగ్రామంకు దగ్గరలో ఉన్నాడని నిర్ధారించుకుని బోరబండ పోలీసులు ఉత్తరప్రదేశ్‌కు వెళ్ళి అతన్ని అరెస్టుచేసి హైదరాబాద్‌కు తీసుకువచ్చి అతన్ని అరెస్టుచేశారు. తన భార్యను చంపడానికి వాడిన కత్తిని సీజ్‌చేసి అతనిని చంచల్‌గూడ జైలు రిమాండ్‌కు తరలించారు. ఈకేసు దర్యాప్తులో కీలకంగా వ్యవహరించిన బోరబండ సిఐ రవికుమార్, ఎస్సైలు సర్దార్ జమాల్, మనోజ్‌కుమార్, కానిస్టేబుళ్ళు రాంబాబు, లింగమూర్తిలను పంజాగుట్ట ఏసిపి మోహన్ కుమార్ అభినందించారు.

## విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ

**యూసుఫ్‌గూడ, జూలై 13, ప్రభాతవార్త**

క్రమశిక్షణతో కూడిన విద్యను చిన్ననాటి నుంచే అలవరచుకునేలా చూడాలని కార్పోరేటర్ సబీహాగౌసుద్దీన్ అన్నారు. గురువారం డివిజన్ పరిధిలోని పర్వత్‌నగర్ ప్రభుత్వ పాఠశాలలో సీనియర్ టిఆర్ఎస్ నాయకులు బ్రహ్మం అన్నయ్య సి.రవి 12వ వర్ధంతి సందర్భంగా బ్రహ్మ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్‌బుక్కుల పంపిణీ కార్యక్రమంలో కార్పోరేటర్ సబీహాగౌసుద్దీన్ నియోజకవర్గం మైనార్టీ సెల్ అధ్యక్షులు మహ్మద్ గౌసుద్దీన్‌లు పాల్గొని పాఠశాలలోనే పేద, మధ్యతరగతి విద్యార్థులకు నోట్‌బుక్కులను పంపిణీ చేశారు. పర్వత్‌నగర్‌లో గత 12సంవత్సరాలుగా విద్యార్థులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడంతో పాటు నోటుబుక్కుల పంపిణీ, దుస్తుల పంపిణీ కార్యక్రమం చేపడుతూ వస్తున్నామని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో డివిజన్ టిఆర్ఎస్ అధ్యక్షులు లింగాల ఆయిలయ్య, కోఆర్డినేటర్ వీరారెడ్డి, జాహెద్ షరీఫ్, టిఆర్ఎస్ రాజు, శంకర్ గంగపుత్ర, విష్ణు, శ్యామ్‌సుందర్‌రెడ్డి, రాముయాదవ్, కళ్యాణ్ నాయక్, రాజు, సుంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## కట్టమైసమ్మ దేవాలయ బోనాలకు పెద్దఎత్తున ఏర్పాట్లు

**ధర్నాచౌక్, జూలై 13, ప్రభాతవార్త:** లోయర్ ట్యాంక్‌బండ్‌పై నున్న కట్ట మైసమ్మ దేవాలయంలో నిర్వహించే బోనాల పండుగ (ఆషాఢం జాతర) కోసం పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నామని ఆలయ వ్యవస్థాపక కుటుంబ సభ్యులు గోల్కొండ గౌతమ్ కుమార్ పటేల్ తెలిపారు. గురువారం దేవాలయంలో బోనాల పండుగ మహోత్సవ ఆహ్వాన పత్రికలను కార్యనిర్వాహణాధికారి కే.సాంబశివరావుతో కలసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గౌతమ్ కుమార్ పటేల్ మాట్లాడుతూ ఎంతో మహిమాన్వితమైన కట్ట మైసమ్మ దేవాలయంలో ప్రతి సంవత్సరం నిర్వహించే ఆషాఢ బోనాల పండుగకు భక్తులు నగరంలోని నలుమూలల నుండే కాకుండా తెలంగాణలోని వివిధ జిల్లాల నుండి కూడా తరలి వస్తూ ఉంటారని తెలిపారు. ఈ సంవత్సరం బోనాల పండుగ ఈనెల 16వ తేదీ ఆదివారం ఉదయం అమ్మవారికి పంచామృతాభిషేకంతో ప్రారంభం అవుతుందని, అనంతరం ప్రత్యేక సుగంధభరిత పుష్పాలంకరణ, బాలభోగము, దివ్యదర్శనం, నిషీపూజ, బలిహరణ ద్వార బంధనము ఉంటాయని తెలిపారు. మరునాడు 17 వ తేదీ సోమవారం ఉదయం 5.30 నిమిషాలకు అమ్మవారికి పంచామృతాభిషేకంతో ప్రారంభం అయి, అనంతరం రక్తాక్షీ అలంకరణ, బాలభోగం, అమ్మవారి దివ్యదర్శనం మధ్యాహ్నం ఘటోత్సవం, గంగాతెప్పోత్సవం, సాయంత్రం గావు కళ్యాణం, రంగం, రాత్రి పోతరాజుల విన్యాసముతో ఆషాఢ జాతర (బోనాలు) కార్యక్రమాలు ముగుస్తాయని వివరించారు. బోనాల కార్యక్రమానికై తరలి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలుగకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేస్తున్నామని, భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని, బోనాల పండుగను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో దేవాలయ ప్రధాన అర్చకులు సాత్విక్‌శర్మ, రాజేష్ శర్మ, సీనియర్ అసిస్టెంట్ సత్యనారాయణ పాల్గొన్నారు.

## అద్భుతంగా సాగిన 'ద్వారక ఘట్టం' ప్రదర్శన

**చిక్కడపల్లి, జూలై 13 ప్రభాతవార్త:** అక్కిరాజు ఆర్ట్స్, చౌదూరి కళాపీఠం సంయుక్త ఆధ్వర్యంలో విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ.రామారావు శతజయంతి మహోత్సవాల సందర్భంగా చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళాసుబ్బారావు కళావేదికలో ప్రముఖ రంగస్థలనటులు అక్కిరాజు సుందరరామకృష్ణ, కల్యాణానంద పీఠం అధినేత, ప్రముఖ రంగస్థల కళాకారుడు బ్రహ్మశ్రీ పులిగడ్డ హనుమంతరాయశర్మ ఇరువురు నిర్వహించిన 'ద్వారక ఘట్టం' ప్రదర్శన అందరిని మంత్రముగ్ధులను చేసింది. ముఖ్యంగా అక్కిరాజు సుందర రామకృష్ణ, హనుమంతరాయశర్మ తన హావభావాలతో, ఆహార్యంతో తన వాగ్ధాటితో అద్భుతంగా ప్రదర్శించి అందరి నుంచి ప్రశంశలు అందుకున్నారు. ఈ కార్యక్రమానికి ముందు డాక్టర్ అక్కిరాజు సుందర రామకృష్ణ విరచితమైన 'తుమ్మలాన్వయ నిన్నిదే దోయిలింతు' 'త్రిశతి' గ్రంథాన్ని సంగీత, సాహిత్య, నాటక కళాభిమాని, 'పద్మ భూషణ్ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ ఆవిష్కరించారు. అనంతరం అద్భుతంగా నాటకాన్ని ప్రదర్శించిన వారిని సత్కరించారు. కార్యక్రమంలో చౌదూరి కళాపీఠం వ్యవస్థాపకులు, ప్రఖ్యాత కవి, రచయిత చౌదూరి నరసింహారావు, ప్రముఖ పద్యకవి వై.రామకృష్ణారావు, విమర్శకులు రామారావు పాల్గొన్నారు.

## అమ్మవారికి లక్ష పుష్పార్చన

**చాంద్రాయణగుట్ట, జూలై 13 ప్రభాతవార్త :** ఆషాడమాస బోనాల జాతర ఉత్సవాలను పురస్కరించుకొని బేలా ముత్యాలమ్మ దేవాలయంలో గురువారం అమ్మవారికి లక్ష పుష్పార్చన పూజలు భక్తిశ్రద్దలతో జరిగాయి. ఆలయ కమిటీ సభ్యులు పొటేల్ సదానంద్, పొటేల్ వరుణ్‌యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన లక్షపుష్పార్చన పూజలో భక్తులు భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో ఆలయ ప్రతినిధులు పొటేల్ రామకృష్ణ యాదవ్, పొటేల్ శ్రీనివాస్ యాదవ్ పూజలు నిర్వహించారు.

**గౌలిపురాలో...** గౌలిపురా మాతేశ్వరీ భారతమాత ఆలయంలో హైదరాబాద్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు సరాబు లక్ష్మణ్ గుప్త కుటుంబ సభ్యులచే లక్ష పుష్పార్చన, అమ్మవారిని గాజులతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు ఆలె భాస్కర్‌రాజ్, కైలాష్ వీర్, బి.వై.శ్రీకాంత్, ఆనంద్, మధుసూదన్ గిరి, సాయిబాబా, డల్లు శివ, వంశీకృష్ణ, ఉదయ్ భాస్కర్ పాల్గొన్నారు.

## సాంస్కృతిక సంస్థలు సేవా కార్యక్రమాలు చేయాలి

**చిక్కడపల్లి, జూలై 13 ప్రభాతవార్త:** సాంస్కృతిక సంస్థలు సంగీత నృత్య ఇతర కళాప్రదర్శనలతో పాటు సమాజ సేవ కార్యక్రమాలలో భాగస్వాములు కావాలని వంశీ సంస్థల అధినేత, కళాబ్రహ్మ వంశీ రామరాజు అన్నారు. వంశీ సంస్థలతో పాటు వేగేశ్న వికలాంగుల అనాధ ఆశ్రమం నిర్వహించడం తనకు ఆత్మతృప్తి ఇస్తుందన్నారు. గురువారం శ్రీత్యాగరాయ గానసభలో రాగరంజని స్వరార్చన సంస్థ నిర్వహణలో సినీ సంగీత విభావరి కార్యక్రమం నిర్వాహకురాలు నాగమణి ఆధ్వర్యంలో జరిగింది. నాగమణి నిర్వహణలో సహ గాయకులు సురేంద్ర, సేతుకుమార్, నాగరాజు, ప్రవీణ్, డాక్టర్‌మురళీ రాంకుమార్,ఉదయ్‌భాస్కర్, శివన్నారాయణ, వి.ప్రసాద్, ఫణి ప్రకాశ్, డివివి.ప్రసాద్, నాగరాజు,గాయణీమణులు సుజాత, లలిత, శాంతి, స్వాతి, గీత, ఆమని, శివానీ, లక్ష్మి, రత్నం, లక్ష్మిశ్రీనివాస్ తదితరులతో కలిసి అలనాటి నేటి సినీగీతాలను ఆలపించారు. అనంతరం సభాకార్యక్రమంలో ఆపర్ణ, గీత అంధులకు ఆర్థిక సహాయంగా నాగమణి దంపతుల చేతులమీదుగా నగదు సహాయం అందించారు. ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ వంశీ రామరాజు వారి సేవాభావాన్ని అభినందించారు. వేదికపై మల్లె పూల వెంకటరమణ, నాగేంద్ర, దైవజ్ఞశర్మ తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం

**దుండిగల్, జూలై 13 ప్రభాతవార్త :** రైతన్నకి 24గంటలు ఉచిత విద్యుత్ వద్దంటూ టిపిసిసి ప్రెసిడెంట్ రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. దుండిగల్‌లో బస్‌స్టాప్ సెంటర్ వద్ద పార్టీ శ్రేణులు, రైతులతో కలిసి ఆయన రేవంత్‌రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేశారు. రైతులకు మూడు గంటల కరెంట్ చాలన్న కాంగ్రెస్ పార్టీ, ఖబడ్దార్ రేవంత్‌రెడ్డి అంటూ రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ, రేవంత్‌రెడ్డి డౌన్‌డౌన్ అంటూ నినాదాలు చేశారు. రైతులకు అన్యాయం చేయాలని చూస్తున్న రేవంత్‌ను తమ పొలిమేరల్లోకి అడుగుపెట్టనివ్వబోమని తెగేసి చెప్పారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణలో రైతులకు సిఎం కెసిఆర్ అండగా నిలిస్తే కాంగ్రెస్ పార్టీ మాత్రం రైతుల పొట్టకొట్టేందుకు చూస్తుందని మండిపడ్డారు. ఉచిత విద్యుత్‌పై రేవంత్ వ్యాఖ్యలను బిఆర్ఎస్ తీవ్రంగా ఖండిస్తుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ హాయాంలో కరెంట్ కష్టాలు ఏవిధంగా ఉన్నాయో ప్రజలు స్వయంగా అనుభవించారని, తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత కరెంట్ కష్టాలు శాశ్వతంగా దూరం చేశామని స్పష్టం చేశారు.దేశానికే అన్నం పెట్టె రైతన్నలకు అన్యాయం చేయాలని చూస్తున్న రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ వెంటనే రైతన్నలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, రైతుసమన్వయసమితి అధ్యక్షులు, డివిజన్, వార్డు అధ్యక్షులు, నాయకులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**అమ్మవారికి బోనాల సమర్పణ**

**చాంద్రాయణగుట్ట, జూలై 13 ప్రభాతవార్త :** ఆషాడమాస బోనాల జాతర ఉత్సవాలను పురస్కరించుకొని సిటీ కళాశాల విద్యార్థుల ఆధ్వర్యంలో గురువారం లాల్‌దర్వాజ శ్రీసింహవాహిణి మహంకాళి అమ్మవారికి బోనాలు సమర్పించారు.డప్పుదరువులతో పోతరాజులు, శివసత్తులు,కళాకారుల నృత్యాలతో వందలాది మంది విద్యార్థులు ఊరేగింపుగా తరలివచ్చి అమ్మవారికి బోనాలు, పట్టువస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ రాజేందర్ యాదవ్ విద్యార్థులకు ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఏబివిపి విద్యార్థులు నితిన్‌న, వాసు, దిలీప్, కళ్యాణ్, అనూష, సింధూ, ఆలయ కమిటీ సభ్యులు కె.వెంకటేష్, అరవింద్ కుమార్ గౌడ్, మారుతీ యాదవ్ పాల్గొన్నారు.


తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహనగర పాలక సంస్థ
GHMC

నిట్ నెం.E/5826/10/2023-24/176, తేది: 12.07.2023, పని పేరు: "GHMC సర్కిల్-3, హయత్‌నగర్ యొక్క వార్డ్ నం.లు 11, 12, 13 & 14ల వివిధ ప్రదేశాలలో బోనాలు పండుగ పురస్కరించుకొని దేవాలయాలకు అప్రోచ్ రోడ్‌లకు రాళ్ల పొడి మరియు కంకర పరచడం పని మరియు సరఫరా" (4 పనులు) కొరకు. అంచనా మొత్తం: రూ.9.63 లక్షలు, బిడ్స్ స్వీకరణకు చివరి తేదీ, సమయం: 15.07.2023న సా.5.30 గం. అధికారి పేరు, చిరునామా, సెల్ నెం: శ్రీ కె. రమేష్ బాబు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, హయత్‌నగర్ సర్కిల్-3, GHMC, (M) 8790374055, 7331189513. తదుపరి వివరాలు ఇ-ప్రొక్యూర్‌మెంట్ @http://www.eprocurement.telangana.gov.in వద్ద చూడవచ్చును.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, హయత్‌నగర్ సర్కిల్-3, GHMC

DIPR.No.4215-PP/CL/Advt/1/2023-24, తేది: 13.07.2023



తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహనగర పాలక సంస్థ
'ఇ ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన నిర్వహణ పనులు'
GHMC

నిట్ నం. 15/EE-7(4B)/CRZ/GHMC/2023-24

పనిపేరు: క్ర.సం. నం. 1 నుండి 34. అంచనా ధర (రూ.లక్షలలో): రూ.420.50 లక్షలు. బిడ్స్ స్వీకరణకు ప్రారంభ/చివరి తేదీలు, సమయం: డౌన్‌లోడ్ ప్రారంభ తేదీ: 14.07.2023 ఉ.11.30గం. వద్ద. బిడ్స్ స్వీకరణకు చివరి తేదీ: 21.07.2023 ఉ.11.30గం. వద్ద. అధికారి పేరు, చిరునామా, సెల్ నం: శ్రీ యు. బసవరాజ్ EE, సంతోష్‌నగర్, సర్కిల్-7, చార్మినార్ జోన్, మస్జిద్ గ్రౌండ్, దరాబ్‌జంగ్ కాలనీ, సంతోష్‌నగర్, హైదరాబాద్. ఫోన్ నం. 7799552216. తదుపరి వివరాలు ఇ-ప్రొక్యూర్‌మెంట్ @www.tender.telangana.gov.in వద్ద చూడవచ్చును.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సంతోష్‌నగర్ సర్కిల్-7, చార్మినార్ జోన్, గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్.

DIPR.No.4223-PP/CL/Advt/1/2023-24 తేది: 13.07.2023



**LEGAL NOTICE**
Under Order 5 Rule 20 of C.P.C.

To
1.The Pink Estate Pvt Ltd., Rep by its Authorized B. Ram Babau S/o Sri Ramchandra Raju, Occ: Business, Aged about 35 years, R/o C-4, Balaji Nagar, Apartments, Dharmakaram Road, Ameerpet, Hyderabad vide Redg GPA No. 719 of 1994 Dt.16-03-1984 at Registered Office at Ranga Reddy District.
2.Smt Uma Gupta W/o Not Known aged 45 Years Occ: Business Corporate Office, Flat No. 221, Amrutha Vile Bhavan Road, Somajiguda, Hyd.
3. K. Bapi Raj S/o Now Known Aged 55 Years, Occ: Business, Corporate Office, F. No. 221, Amrutha Vile Bhavan Road, Somajiguda, Hyderabad.
4. P. Gopal S/o P. Yellaiah, Aged 42 Years, Occ: Business R/o Peddamangalaram Village, Moinabad Mandal , Ranga Reddy District.
5. Smt Mettu Anasuya W/o Mettu Srinivasa Reddy, Aged 40 Years, Occ: Housewife R/o Plot No.10-534, EC Nagar, Cherlapally, Keesara Mandal,. Ranga Reddy
6. Madi Shiva Reddy S/o Madi Laxma Reddy, Aged about 42 Years, Occ: Business R/o Chandanagar, Moinabad Mandal, Ranga Reddy District.
It is to inform you all the above addressee that petitioner namely K. Santosh and K. Tarun filed Transfer O.P. No. 729 of 2022 On the File Of Principal District Judge, Ranga Reddy at L.B.Nagar Hyderabad. The above matter has come for hearing on 10-07-2023 for filing of your counter. You did not appeared personally or through your counsel.
2. Therefore the Hon'ble Court directed the petitioner's Counsel to take the step petition under Order 5 Rule 20 and permitted both the petitioners to publish the Paper Advertisement through " VAARTHA DAILY NEWS PAPER , HYDERABAD AND RANGA REDDY DISTRICT. for your appearance personally or through your counsel on 22-08-2023 at the On the File Of Principal District Judge, Ranga Reddy at L.B.Nagar Hyderabad. Timing at 10.30 A.M. Failing which matter would be decided on merit in your absence as ex-party orders. Hence this legal notice.

**JOGRAM TEJAVATH,** M.A. LL.B
ADVOCATE
1-19-80/26, Vijaypuri Colony, Sainikpuri Colony, A.S. Rao Nagar, Secunderabad 500 062.
Cell : 9440064623



**THE COURT OF THE HON'BLE V SENIOR CIVIL JUDGE, C.C.C., AT :: HYDERABAD**
**O.S. NO. 149 OF 2023**

BETWEEN:
Smt. BHAMIDIPATI JANAKI and others ... **Plaintiffs**
**AND**
Sri. B. MOHAN REDDY ... **Defendant**

To
Sri. B. Mohan Reddy, S/o. B. Raja Reddy R/o. 1-6-455/2, Zamistanpur, Musheerabad, Hyderabad.
Sir,
The Plaintiffs filed the above suit against you for Declaration of Title and Perpetual Injunction. The case is posted to **31.07.2023** for your appearance. You are required to attend the Hon'ble Court on the said date at **10.30 a.m.**, failing which, the case will be decided exparte.
(BY ORDER OF THE COURT)

**P. NAGA PRADEEP**
**A. SANJAY**
ADVOCATES
H. No. 2-4-215, Road No. 9A, Snehapuri Colony, Nagole, Hyderabad - 500 102
**Mobile: 98480 54843**



**IN THE COURT OF HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE-Cum-IV ADDL. METROPOLITAN MAGISTRATE, MEDCHAL-MALKAJGIRI DISTRICT. AT: L.B.NAGAR**
**O.S.NO. 335 OF 2023**

**Between :**
Medisetty Dileep Kumar ...**Plaintiff**
**AND**
The Branch Manager, SBI & Other's ...**Defendant Nos. 1-3**

**To:**
**All Concerned**
**(Defendant No.3)**
Please take Notice that the above named Plaintiff had filed a Suit for Declaration to declare him as the only Legal Heir of Late Smt. MEDISETTY MANJULA in O.S.No. 335 of 2023 before the Hon'ble Principal Junior Civil Judge-Cum-IV Additional Metropolitan Magistrate, L.B.Nagar. Therefore, all those who are concerned with the above case are hereby directed to make appearance in person or through duly instructed Advocate before the Hon'ble Principal Junior Civil Judge-Cum-IV Additional Metropolitan Magistrate, L.B.Nagar, on 24/07/2023 at 10.30 a.m. without fail. Otherwise, the matter shall be decided in accordance of the law.

**(BY THE ORDER OF THE HON'BLE COURT)**
**Sd/-. (Vijay Kumar Sunnapu, M.A., LL.B.) Advocate**
Flat No.502, 5th Floor, swamy Reddy & Suryanarayana Residency, Street No.11, H.M.T.Nagar, Nacharam, Hyderabad-76. **Cell : 9391138926**



**IN THE COURT OF HON'BLE I ADDL.JUNIOR CIVIL JUDGE-CUM-I ADDL. METROPOLITAN MAGISTRATE AT MALKAJGIRI.**
**O.S.No. 729 of 2021**

Between:
UNION BANK OF INDIA (Erstwhile Andhra Bank) Having its branch at Netaji nagar, Hyderabad. ...**Plaintiff**
**AND**
M/s. SHIVA LEELA COMMUNICATIONS ...**Defendant No. 1&2**

TO,
1. M/S SHIVA LEELA COMMUNICATIONS & UTILITY SERVICES Represented by its Proprietor, Mrs. P. Leelavathi W/o. P.A.Narasimha Rao, Aged: 61 Years, Occ: Business, H.No. 1-4-210/5&6/102, shop No.4, Pooja Towers, Nethaji Nagar, Kapra, Hyderabad-500062.
2. Mrs. P. Leelavathi W/o. P.A.Narasimha Rao, Aged: 61 Years, Occ: Business, H.No. 1-4-210/5&6/102, shop No.4, Pooja Towers, Nethaji Nagar, Kapra, Hyderabad-500062.

**NOTICE TO THE DEFENDANTS No.1-2**
WHEREAS THE ABOVE NAMED PLAINTIFF HAS BEEN FILED A SUIT VIDE O.S No.729/2021 UNDER SECTION 26 R/W UNDER ORDER VII RULE 1 TO 7 OF C.P.C, BEFORE HON'BLE COURT OF THE HON'BLE I ADDL.JUNIOR CIVIL JUDGE-CUM-I ADDL. METROPOLITAN MAGISTRATE AT MALKAJGIRI. AGAINST YOU AND THE SAME IS POSTED FOR YOUR APPEARANCE ON 04-08-2023.
WHOEVER MAY BE CONCERNED TO THIS PETITION ARE HEREBY DIRECTED TO TAKE NOTICE AND APPEAR BEFORE THE HON'BLE COURT ON 04-08-2023 AT 10.30 A.M EITHER IN PERSON OR THROUGH ADVOCATE FAILING WHICH THE SUIT WILL BE HEARD AND DECIDED IN YOUR ABSENCE.
BY ORDER OF THE HONBLE COURT OF I ADDL.JUNIOR CIVIL JUDGE-CUM-I ADDL. METROPOLITAN MAGISTRATE AT MALKAJGIRI.

**ADVOCATE FOR THE PLAINTIFF:**
**G.DURGA PRASAD,**
M.B.A., B.L. I.R.P.M.,
Plot No.308, Street No.8-N, Bhavani Nagar, Kapra, ECIL Post, Hyderabad-500 062.
**CELL: 9849708498**



**IN THE COURT OF THE HON'BLE I SENIOR CIVIL JUDGE CITY CIVIL COURT, AT : HYDERABAD**
**S.O.P. No. 55 OF 2023**

Between:
**1) Mr. Voruganti Srinath** S/o Voruganti Narsimha Rao, Hindu, Aged about 47 Years, Occ: Private Employee, R/o No.16-2-705, 13 to 16, Flat No.103, Shailaja Dreams Apartments, Malakpet, Hyderabad. Telangana State-500036. Mobile No.9912291888.
**2) Voruganti Sri Shidvika (Minor)** D/o Voruganti Srinath, Aged: 10 Years, Occupation: Student, Rep by her father and Natural Guardian, Voruganti Srinath, R/o No.16-2-705, 13 to 16, Flat No.203, Shailaja Dreams Apartments, Malakpet, Hyderabad. Telangana State-500036.
**Petitioner No.1 & 2**
AND
**1. Life Insurance Corporation of India,** Warangal Branch, Warangal District-506002
**2. All Concerned Respondents**
The above named petitioner filed Succession, O.P. for grant of Succession Certificate U/Section 372 of Indian Succession Act 1925 in their favour in respect of Late Voruganti Keerthi W/o Voruganti Srinath who died on 02.04.2020. and all concerned persons hereby informed through this notice to appear before the Honourable I Senior Civil Judge, City Civil Court, Hyderabad either personally or through advocate on **02.08.2023 at 10.30 a.m.** if any body having any objection, rights, interest claims to raise before the Honourable Court failing which the Honourable Court may be pleased to pass an appropriate order in the above case.
(BY ORDER OF THE HONOURABLE COURT)

**Sd/- R.V. SUBBA RAO**
**Mr. A. ANIL KUMAR**
**Advocates**
No.1-8-15/1, Plot No.14, "Srinadha", Hanumannagar, Dilshuknagar, Hyderabad-60



**PUBLIC NOTICE**

This is to inform you all that my client i.e., **Sri. Nellikonda Anirudh,** S/o: Nellikonda Niranjan Goud Age:41 years, Occ: Advocate, H.No: 3-4-97/3, Indira Nagar, Ramanthapur, Uppal, Medchal Malkajgiri Dist.,- 500 013 has instituted a suit against Smt. Lingala Ramadevi w/o Late Lingala Gouri Das with vide O.S NO 383 of 2022 (New No) on the file of IInd Addl Junior Civil Judge, Malkajgiri, (O. S. No. 1796 of 2021 (Old Suit No on the File of VII Addl. Junior Civil Judge, Ranga Reddy District Court, L.B Nagar)) and whereas the Smt. Lingala Ramadevi w/o Late Lingala Gouri Das has settled the dispute by way of Compromise petition filed before the Hon'ble Court under order 23 rule 3 dated: 31-01-2023 and the same has been allowed under Compromise decree dated: 03-07-2023 by IInd JCJ Cum VI Addl MM Court, Malkajgiri at L.B Nagar Court Complex in Survey no's 36/ఆ-Part, admeasuring 242 Sq.yards situated at: Ramanthapur Bhagayath Village, Uppal Revenue Mandal, Medchal Malkajgiri District, GHMC Municipality, Telangana.

**SCHEDULE OF PROPERTY**
All that the wet agricultural land bearing in survey no 36, 36-Part, 36-P, 36-/ఆ Part, 36-/ఆ-P, 36/ఆ, 36^A-Part, 36^A-P, admeasuring 242 Square Yards or Ac. 0.02 gts., situated at Ramanthapur Bhagayath Village, Uppal Mandal, Medchal Malkajgiri District, (Previously Ranga Reddy District). Under S.R.O Uppal and bound by: North: Owner's Property, South: Neighbor's Land, East: Road, West : land of Durgesh.
If anyone has any right, claim, title, interest over the said schedule property, then they may approach the undersigned within 30 days from the date of publication of this notice with all relevant proofs. If no claims are received from any person within the said period, my client is forwarded to obtain permission from governmental authorities, it is further submitted that ignoring these cautions notice publication and enter into any sort of dealings with Smt Lingala Ramadevi or any illegal persons in respect of the above said schedule property then the same is not binding on my client and my client is not responsible or liable for such transactions. The illegal purchasers are liable for civil and criminal prosecution under court of law.

**Sd/- NARESH KUMAR NARSINGOJU**
**RAJU GANGAPURAM**
**SURESH KADARI**
**Advocates**
H.No. Plot No.5, Tuljabhavani Nagar, Hasthinapuram, Hyderabad. **Ph: 9885313666**
**(Counsel For Plaintiff/Petitioner)**



**IN THE COURT OF THE HON'BLE V Addl. METROPOLITAN MAGISTRATECUM I AJCJ, MEDCHAL MALKAJGIRI DISTRICT, AT:MALKAJGIRI**
**O.S.NO.389 OF 2023**

Between:
M.Somaiah ...**Plaintiff**
**AND**
The Sub Registrar Office, Ghatkesar Mandal, Medchal - Malkajgiri District.& 2 Others ...**Defendants**

**NOTICE**
To,
1.M.Vijaya Kumar, S/o. M.Ramaiah, Aged about: 63 Yrs. Occ: Business. R/o. H.No.2-3-647/B/5. Presently residing at H.No.2-3-6036/14/A/I. Prem Nagar, Amberpet, Hyderabad. Telangana-500013.(2). M/s. Chidrupi Financial Serves Pvt Ltd. Rep.by its Director K.Raghuveer Reddy. S/o. Late K.Ganga Reddy, Aged about 69 Yrs. Occu: Business. R/o.H.No.8-7-177/10/9. Swamadhma Nagar. Old.Bowenpally, Secunderabad-500011.
Take Notice that the Plaintiff has filed the above suit against the Defendants that the summons were served through R.P.A.D.Defendants Defendant No.1 set exparte this Hon'ble Court has issued the summons through this Publication for your appearance on **28-7-2023** at **10.AM** be presnt in person or through your Advocate failing which the case will be set exparte accordingly.
//By order of the court//

**CH.VENKATESWARULU**
Advocate
H.No.3-18-110/401, Sai Krishna Residency, Ramanthapur, Hyderabad.
**Cell:8074740526.**



**IN THE COURT OF THE HON'BLE I ADDL JUNIOR CIVIL JUDGE CUM-V ADDL. METROPOLITAN MAGISTRATE MEDCHAL-MALKAJGIRI DISTRICT: AT L.B. NAGAR**
**O.S. No. 459 OF 2023**

Between:
**1. Mr. Surapaneni Nagabushana Rao** S/o Surapaneni Sathyanarayana, Age: 69 Years, Occu: Business, R/o Flat No.106, MGR Habitat, Street No.8, Co-operative Bank Colony, Nagole, Medchal-Malkajgiri District-500068.
**2. Mr. Surapaneni S. Chowdary** S/o Surapaneni Nagabushana Rao, Aged: 48 Years, Occ: Bank Employee, R/o H.No. 11-13-99/2/306, Flat No.306, Road No.3, SRK Puram, Ranga Reddy District-500035.
**3. Vemuri Radhika** D/o Late Surapaneni Vijaya Laxmi, Age: 47 Years, Occ: Housewife, No.1-18-113-MIG-C-21, Dr. A.S.Rao Nagar, Near Huda Park, ECIL, Secunderabad-500062. ...**Plaintiffs**
VS
**1. The Tahasildar/Mandal Revenue Officer,** Uppal Mandal, Medchal-Malkajgiri District-500039.
**2. ALL CONCERNED ...Defendants**
Please take notice that the above named plaintiffs have filed the above suit against defendants for declaration to declare the plaintiffs are the legal heirs of the **Late. SURAPANENI VIJAYA LAXMI:** in respect of Suit Schedule Property All that the Flat No.106, in Ground Floor, Bearing Municipal No.2-3-113/106, of MGR Habitat with a plinth area of 1055 square feet Including common areas and car parking, together with undivided share of land admeasuring 32 Square Yards or 26.75 Square meters out of total land 1000 square yards constructed on Plot Nos. 42 & 43 in Survey No.94/2, Situated at Co-operative Bank Colony, Nagole under GHMC L.B.Nagar Circle Uppal Mandal, Medchal-Malkajgiri District and same is posted to 28.08.2023 for objections of the defendants if any person or persons have any objection, right, claim, title or interest over the suit schedule property on behalf of defendants may appear before the above mentioned court on 28.08.2023 at 10.30 a.m. through person or their advocate, otherwise the Honourable court may be pleased to pass an appropriate order in the above case.
(BY ORDER OF THE COURT)

**Sd/- A. ANIL KUMAR**
**K. RAVI KUMAR**
**Advocates**
**Counsel For Plaintiff,** No.1-8-15/1, Plot No.14, "Srinadha" Hanumannagar, Dilshukhnagar, Hyderabad-500060.

## బోనాల సందర్భంగా కట్టుదిట్టమైన ఏర్పాట్లు

### అమ్మవార్ల ఆలయాలను సందర్శించిన కమీషనర్ చౌహాన్



ఏర్పాట్లను పరిశీలిస్తున్న రాచకొండ పోలీస్ కమీషనర్ డి.ఎస్ చౌహాన్

**నేరెడ్‌మెట్, జూలై 13 ప్రభాతవార్త:** బోనాల పండుగ సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా, కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని రాచ కొండ సిపి డి.ఎస్.చౌహాన్ అధికారులను ఆదేశించారు. గురువారం మల్కాజి గిరిలోని ఓల్డ్ మల్కాజిగిరి మహంకాళి అమ్మవారి ఆలయం, సఫిల్‌గూడలోని కట్టమైసమ్మ ఆలయాలను ఆయన సంబంధిత అధికారులతో కలసి పరిశీలిం చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆదివారం జరగబోయే మహంకాళి బోనాల పండుగ సందర్భంగా ఆలయాలకు వేలాది సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉందన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖల అధికారుల సమన్వయంతో పని చేయాలన్నారు. ముఖ్యంగా మహిళలు, చిన్నారులు, వృద్దుల కోసం ప్రత్యేక జాగ్రత్తలు చేపట్టాలన్నారు. ఆలయ ఆవరణలో పార్కింగ్ చేయడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. మహిళల రక్షణ కోసం షీ టీం బృందాలు నిరంతరం పనిచేస్తాయన్నారు. భక్తులు సైతం పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీసిపి జానకి, ఏసిపి నరేష్ రెడ్డి, కుషాయిగూడ ఏసిపి వెంకట్ రెడ్డి, నేరేడ్‌మెట్, మల్కాజిగిరి సీఐలు పాల్గొన్నారు.

## యోగి ప్రభుత్వం సర్వ సేవా సంఘ్ భవనాల కూల్చివేతలను నిలిపివేయాలి సిపిఐ




నిరాహార దీక్షలో కూర్చున్న అరవింద్‌రెడ్డి, నాయకులు

**హయత్‌నగర్, జూలై 13 ప్రభాతవార్త :** ఉత్తరప్రదేశ్‌లో యోగి ప్రభుత్వం సర్వ సేవసంఘ్ భవనాల కూల్చివేతను వెంటనే నిలిపివేయాలని సంఘం జాతీయ అధ్యక్షుడు వెదిరె అరవింద్‌రెడ్డి, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆందోజు రవీంద్రాచారి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ముత్యాల యాదిరెడ్డి డిమాండ్ చేశా రు. ఈ మేరకు పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ పాపయ్యగూడ భూదాన భూమిలో వేసిన గుడిసెల పోరాట కేంద్రంలో నిర్వహించిన ఒక్కరోజు నిరా హార దీక్షలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సర్వసేవాసంఘం నాయకులు ఆచార్య వినోబావే తన గురువైన మహాత్మా గాంధీని స్ఫూర్తిగా చేసుకుని దేశవ్యాప్తంగా లక్షలాది ఎకరాల భూములను దా నంగా తీసుకుని పేదలకు పంచడంతో పాటు గాంధీ స్ఫూర్తి భవనాలు, సర్వ సేవా భవనాలను నిర్మించినట్లు తెలిపారు. అట్టి భవనాలను ఉత్తరప్రదేశ్‌లోని యోగి ఆదిత్యానాథ్ ప్రభుత్వం ధ్వంసం చేయడం దురదృష్టకరమన్నారు. యోగి ప్రభుత్వ చర్యలను తాము వ్యతిరేకిస్తున్నామని వెంటనే సర్వసేవా సంఘ్‌భవనాల కూల్చివేతను ఆపివేయాలన్నారు.దీక్షలో నాయకులు సైదులు, కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్, మాజీ కౌన్సిలర్ హరిసింగ్‌నాయక్, నాయకులు వేణుగోపాలచారి, పొన్నాల యాదగిరి, రమావత్ సక్రునాయక్, చల్లా నారాయణరెడ్డి, భుక్యాక్రాంతి పాల్గొన్నారు.

## నిరుపేద బాధితులకు బిఎల్ఆర్ ట్రస్ట్ అండ



మృతుడి కుటుంబానికి సహాయం అందిస్తున్న బి ఎల్ ఆర్ ట్రస్ట్..

**కుషాయిగూడ, జూలై 13 ప్రభాతవార్త :** వివిధ రకాల బాధితులకు బిఎల్ఆర్ ట్రస్ట్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ట్రస్టు ప్రతినిధి గుమ్మడి జైపాల్ రెడ్డి పేర్కొన్నారు. కంప్రెసర్కిల్ పరిధిలోని మీర్‌పేట్ డివిజన్ ఎస్‌బి కాలనీ ఓల్డ్ మీర్‌పేట్ శాంతినగర్‌కు చెందిన ఉదయ్‌కుమార్ బ్రెయిన్ స్ట్రోక్‌తో మరణించ డంతో సమాచారం తెలుసుకున్న బిఎల్ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకులు బండారి లక్ష్మారెడ్డి ఆదేశానుసారం ట్రస్ట్‌ప్రతినిధి గుమ్మడి జంపాల్‌రెడ్డి మృతుని సహో దరుడు క్రాంతికుమార్‌కు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు బండారి లక్ష్మారెడ్డి ప్రత్యక్ష దైవంగా నిలిచారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాకేష్, రాజు, శ్యామ్, కుందన్, దయానంద్, మన్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు వ్యతిరేక కాంగ్రెస్‌కు ప్రజలే బుద్ధి చెబుతారు: రామిడి రాంరెడ్డి

**సరూర్‌నగర్, జూలై 13 ప్రభాతవార్త:** రైతు వ్యతిరేక కాంగ్రెస్‌కు రానున్న ఎన్నికల్లో తెలంగాణ అన్నదాతలే బుద్ధి చెబుతారని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు రామిడి రాంరెడ్డి అన్నారు. సిఎం కెసిఆర్ నేతృత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం రైతాంగానికి ఇస్తున్న 24 కరెంట్ విష యంలో రేవంత్‌రెడ్డి ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా మాట్లాడడాన్ని నిరసిస్తూ గురువారం బడంగ్‌పేట్‌లో ఆయన దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా రాంరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి రైతులకు ఏ మాత్రం ప్రేమలేదనీ వారిని తప్పుదోవ పట్టించే విధంగా ప్రయత్నిస్తున్నదని ఆరోపిం చారు. కార్యక్రమంలో భాగ్యనగర్ సొసైటీ ఛైర్మన్ మర్రి నర్సింహారెడ్డి, బిఆర్ఎస్ ఫ్లోర్‌లీడర్ సూర్ణగంటి అర్జున్, మాజీ ఎంపిటిసి పెద్దబావి ఆనంద్‌రెడ్డి, పలువురు కార్పొరేటర్లు, నాయకులు పాల్గొన్నారు.

## సంస్కృతికి ప్రతీక బోనాల ఉత్సవాలు : చేగూరి



ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న వెంకటరమణ తదితరులు

**మలక్‌పేట, జూలై 13 ప్రభాతవార్త :** బోనాల ఉత్సవాలు తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తాయని అఖిలభారత హైదరాబాద్ హమాలీ సంఘం ఛైర్మన్, ఆనియన్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు చేగూరి వెంకట రమణ పేర్కొన్నారు. మలక్‌పేట్ మహబూబ్‌మానన్ మార్కెట్‌లో నవదుర్గా మాత ఆలయంలో బోనాల ఉత్సవాలను పురస్కరించుకుని ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవ త్సరం మార్కెట్‌లో బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో అనిల్, వెంకటేష్, మల్లి తదితరులు పాల్గొన్నారు.

## బాలాపూర్‌లో ఘనంగా బోనాల ఉత్సవాలు



బోనాన్ని అమ్మవారికి సమర్పిస్తున్న మేయర్ పారిజాత

**సరూర్‌నగర్, జూలై 13 ప్రభాతవార్త:** బాలాపూర్ గ్రామంలో గురువారం బోనా ల పండుగ ఘనంగా జరిగింది. గ్రామ ప్రజలు భక్తి శ్రద్ధలతో గ్రామ దేవతలకు పూజలు చేశారు. మహిళలు బోనాలతో అమ్మవారి ఆలయాలకు వచ్చి సాక సమర్పించారు. పండుగ సందర్భంగా బడంగ్‌పేట్ మేయర్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి పెద్ద చెరువు వద్ద ఉన్న అమ్మ వారికి బోనం సమర్పించారు. పండుగను పురస్కరించుకొని గ్రామానికి చెందిన టిపిసిసి కార్యదర్శి యెల్మేటి అమరేందర్‌రెడ్డి, రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యుడు కొలను శంకర్‌రెడ్డి, బడంగ్‌పేట్ కార్పొరేషన్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్‌రెడ్డిలతో పాటు పలువురు గ్రామ దేవతల ఆలయాల్లో పూజలు చేశారు. అదే విధంగా మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంఛార్జి, పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందెల శ్రీరాములు యాదవ్ ఆలయాలను సందర్శించి పూజలు చేశారు.

## విద్యార్థులకు నాయకత్వ లక్షణాలు ఉండాలి : గుమ్మకొండ విఠల్‌రెడ్డి



విద్యార్థికి బ్యాడ్జిని ప్రదానం చేస్తున్న గుమ్మకొండ విఠల్‌రెడ్డి

**సరూర్‌నగర్, జూలై 13 ప్రభాత వార్త:** విద్యార్థులు నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలని నాగార్జున విద్యా సంస్థ ఛైర్మన్ గుమ్మకొండ విఠల్‌రెడ్డి పిలుపు నిచ్చారు. మీర్‌పేట్‌లోని నాగా ర్జున మాంటిస్సోరి ఐఐటి ఒలం పియాడ్ పాఠశాలలో విద్యార్థి సంఘం ఎన్నికల్లో గెలుపొందిన విద్యార్థుల ప్రమాణ స్వీకారోత్స వం కనులపండువగా జరిగింది. ఈసందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన విఠల్‌రెడ్డి విద్యార్థుల గౌరవ వందనాన్ని స్వీకరించి వారికి బ్యాడ్జీల ను బహూకరించి అభినందించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థి సంఘం ఎన్నికలు జరిపితే విద్యార్థుకు నాయకత్వ లక్షణాలతో పాటు ప్రజా స్వామ్యంపై అవగాహన కలుగుతుందని తెలిపారు. ఈ నేపథ్యంలో నాగార్జున విద్యా సంస్థల్లో ఆ దిశగా కార్యక్రమాలు చేస్తున్నామని వెల్లడించారు. అదే విధంగా క్రీడల్లో కూడా ప్రోత్సహిస్తున్నామని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డి.మహేష్, ఇంఛార్జిలు దుర్గ, సంధ్య, ప్రశాంతి, రాధిక, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే సమ్మెను ఉధృతం చేస్తాం : సిఐటియూ

**హయత్‌నగర్, జూలై 13 ప్రభాతవార్త :** గ్రామపంచాయతీ కార్మికుల సమస్య లను పరిష్కరించడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తోందని సీఐటీయూ రంగారెడ్డి జిల్లానాయకులు ఏర్పుల నర్సింహ మండిపడ్డారు. సమస్యల పరిష్కారం కోసం కార్మికులు చేస్తున్న సమ్మె 8వ రోజున వారు హయత్‌నగర్‌లో కళ్లకు గంతలు కట్టుకుని నిరసన తెలిపారు. ఈసందర్భంగా నర్సింహ మాట్లాడుతూ పంచాయతీకార్మికులు విధులు నిర్వహించిన కారణం గానే అధికారులు బహుమతులు తీసుకుంటున్నారని, వారు పనులు నిలిపి వేస్తే గ్రామాల్లో చెత్తచెదారాలు పేరుకుపోయి దుర్గంధం వ్యాపించే అవకాశం ఉందన్నారు. అందుకే ప్రభుత్వం వెంటనే స్పందించి కార్మికుల సమస్యలపై చర్చించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. లేని పక్షంలో సమ్మెను ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ ఉపాధ్యక్షుడు కీసర నర్సిరెడ్డి, నాయకులు కనకయ్య, ప్రభాకర్, శివకుమార్, మహేష్, నాగేంద్ర, మహంకాళి, వెంకటమ్మ, లక్ష్మమ్మ, కవిత పాల్గొన్నారు.

## డివిజన్ అభివృద్ధికి నిధులు ఇవ్వాలని మంత్రికి కార్పొరేటర్ వినతి

**సరూర్‌నగర్, జూలై 13 ప్రభాతవార్త:** మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయించాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డిని మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 36వ డివిజన్ కార్పొరేటర్ ఎడ్ల మల్లేష్ ముదిరాజ్ కోరారు. ఈ మేరకు ఆయన గురువారం మం త్రిని కలిసి ఒక వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన ఎస్ఎల్ఎన్ఎస్ కాలనీ, ఎంఎల్ఆర్ కాలనీ, తిరుమల ఎన్‌క్లేవ్‌లలో సిసి రోడ్లు, అనురాగ్‌నగర్‌లో కమ్యూనిటీ హాల్ నిర్మించడానికి రూ.35 లక్షలు కేటాయించేలా సహకరించాలని కోరారు.

## సమస్యల పరిష్కారానికి చర్యలు: కార్పొరేటర్ అరుణ



కాలనీలో పర్యటిస్తున్న కార్పొరేటర్ అరుణ రవీందర్‌రెడ్డి

**సైదాబాద్, జూలై 13 ప్రభాతవార్త:** సైదాబాద్‌కాలనీలోని సమస్యల పరిష్కా రానికి చర్యలు తీసుకుంటామని కార్పొరేటర్ కొత్త కాపు అరుణ రవీందర్ రెడ్డి అన్నారు. సైదాబాద్ కాలనీలోని వివిధ ప్రాంతాల్లో పర్యటించి సమస్యలను పరిశీలించిన అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ ధ్వంస మైన రోడ్లకు మర మ్మతులు చేపడతామని, అవసరమైన చోట నూతన వీధి దీపాలను ఏర్పాటు చేస్తామని, పారిశుధ్య పరిరక్షణకు చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమం లో బసవేశ్వర్ ఉదయ్ సురేష్ లక్ష్మి స్వామి తదితరులు పాల్గొన్నారు.

## బిసిల ప్లీనరిని విజయవంతం చేయండి

**సైదాబాద్, జూలై 13 ప్రభాతవార్త :** ఈ నెల 15వ తేదీన జరిగే బిసిల ప్లీనరిని విజయవంతం చేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లింగాల హరిగౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ప్లీనరి పోస్టర్‌ను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ బిసిల హక్కుల సాధన కోసం జరిగే ప్లీనరికి భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్ ఠాకూర్, గడ్డం నందు, రమేష్, నరేందర్, రమణాకర్, ఫణిగౌడ్, నవీన్ కుమార్, మల్లేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 16న ద్వాదశ జ్యోతిర్లింగాల మాసోత్సవం

**మల్కాజిగిరి, జూలై 13 ప్రభాతవార్త :** శ్రీ వాగ్దేవి సంస్కృత భారతి ఆధ్వర్యం లో బాసర క్షేత్రంలో శారదనగర్‌లో శివయోగి నిర్మల అంబయ్య సిద్ధాంతి సిద్ధాశ్రమంలోని సరస్వతి స్థూప, కోటి పార్థివ లింగ స్థూప సహిత ద్వాదశ జ్యోతిర్లింగముల మాసోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 16వ తేదీన ప్రత్యేకపూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వ్యవస్థాపకులు శివశ్రీ నిర్మల సంధ్య అంబికానాథశర్మ దంపతులు తెలిపారు. పూజల అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నారు. సాహిత్య ధార్మిక కార్యక్రమంలో భాగంగా కవి సమ్మేళనంలో ప్రముఖ కవి, రచయిత కంఠ హనుమంతరావు, తులసి వెంకటరామాచార్యులు, కవి ముదిగొండ సంతోష్‌కుమార్‌శర్మ, బలగం శ్రీని వాస్ పాల్గొననున్నారని సాహితీ ప్రియులు పాల్గొని కార్యక్రమం జయప్రదం చేయాలని వారు కోరారు.

## ఉప్పల్ భగాయత్ మంచినీటి సరఫరాపై సమీక్ష : ఎమ్మెల్యే బేతి



మంచినీటి సరఫరాపై అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న ఎమ్మెల్యే బేతి

ఉప్పల్ భగాయత్‌లో మంచినీటి సరఫరా చేసేందుకు గురువారం ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి జలమండలి హెచ్ఎండిఏ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఉప్పల్ భగాయత్ అసోసియేషన్ నేతలతో కలిసి ఆయన పలు సమస్యలను అధికారులతో కలిసి చర్చించారు. భగాయత్ పరిధిలోని అన్ని ప్రాంతాలకు మంచినీటి సరఫరా చేయాలని ఆదేశించారు. హెచ్ఎండిఏ, వాటర్ వర్క్స్ అధికారులతో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. హెచ్ఎండిఏ లేఅవుట్‌లో మంచినీటి సరఫరా కొరకు జరుగుతున్నటువంటి పనుల గురించి అధికారులతో చర్చించారు వీలైనంత త్వరగా భగాయత్ లో మంచినీటి కనెక్షన్లు ఇవ్వాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎండి అధికారులతోపాటు వాటర్ వర్క్స్ అధికారులు, ఉప్పల్ భగాయత్ అసోసియేషన్ కన్వీనర్ మేకల మధుసూదన్ రెడ్డి, అసోసియేషన్ సభ్యులు దుబ్బ నరసింహారెడ్డి, సల్ల రాజిరెడ్డి, గోనె అర్జున్‌రెడ్డి, వక్కంటి శ్రీనివాస్, పూజల ప్రభాకర్, అరటికాయల శ్రీనివాస్, మేకల సిద్దు తదితరులు పాల్గొన్నారు.

## ఇబ్రహీంపట్నం నూతన ఆర్‌డిఓగా అనంతరెడ్డి

**తుర్కయాంజాల్, జూలై 13 ప్రభాతవార్త :** ఇబ్రహీంపట్నం నూతన ఆర్‌డిఓగా అనంతరెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇబ్రహీంపట్నం ఆర్‌డిఓగా విధులు నిర్వహించిన కె.వెంకటాచారి పదోన్నతిపై బదిలీపై వెళ్లారు. ఈ సం దర్భంగా నూతన పాత ఆర్‌డిఓలకు ఎమ్మార్వోలు, అధికారులు పూలమాలల తోపాటు శాలువలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా నూతన ఆర్‌డిఓ అనంతరెడ్డి మాట్లాడుతూ అధికారులను సమన్వయం చేసుకొని నియోజకవర్గం ప్రగతికి కృషి చేస్తామన్నారు. అనంతరం ఇబ్రహీంపట్నం అభివృద్ధికి ఆర్డీవో కె.వెంకటాచారి అందించిన సహకారంపై పలువురు అధికా రులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వోలు అనితరెడ్డి, సుచరిత, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య పాలనకోసం బీజేపీని గెలిపించాలి : సామ రంగారెడ్డి



ఇంటింటికి బిజెపి కార్యక్రమంలో పాల్గొన్న రంగారెడ్డి, లచ్చిరెడ్డి తదితరులు

**వనస్థలిపురం, జూలై 13 ప్రభాతవార్త :** ఇంటింటికి బిజెపి కార్యక్రమం బి.ఎన్. డివిజన్లో రంగారెడ్డి అర్బన్ జిల్లా బిజెపి అధ్యక్షుడు సామ రంగారెడ్డి ఆధ్వర్యం లో మెడికల్ అండ్ హెల్త్ కాలనీ, గాంధీనగర్ కాలనీలలో పాదయాత్ర నిర్వ హించి కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరిస్తూ.. రాష్ట్ర ప్రభుత్వ వైఫ ల్యాలను ప్రజలకు తెలియజేస్తూ కార్పొరేటర్ లచ్చిరెడ్డితోకలిసి ప్రజా సమస్య లు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బి.ఎన్.రెడ్డి డివిజన్‌లో ఎన్నో ఏళ్ళ కింద వేసిన డ్రైనేజిలు, రోడ్లు కావడం వలన అత్యంత ముంపు ప్రాంతమైన మెడికల్ అండ్ హెల్త్ కాలనీలో ఇల్లు మునిగిపోయే అంతవరద వస్తుందన్నారు. నియోజకవర్గంలో శివారు ప్రాంతాల్లో సరైన డ్రైనేజి వ్యవస్థ, రోడ్లులేక ప్రజలు బిక్కుమంటున్నారన్నారు. శాశ్వత సమస్యలపై ప్రభుత్వానికి ప్రణాళిక లేదన్నారు. అందుకే శివారు కాలనీలను ఎలా అభివృద్ధి చేయాలో తెలియక వదిలేశారన్నారు. దీంతో దగ్గరలో పొంచివున్న వర్షాకాలానికి కాలనీ వాసులు భయబ్రాంతులవున్నారన్నారు. ప్రజాస్వామ్య తెలంగాణ, ఎల్.బి. నగర్ కోసం బీజేపీని గెలిపించాలని కోరారు.

## బీసీ సంక్షేమానికి కెసిఆర్ పెద్దపీట : ఉప్పల



కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఉప్పల, బ్రహ్మయ్య

**ఎల్.బి.నగర్, జులై 13 ప్రభాతవార్త :** బీసీల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని కులవృత్తుల వారికి ముఖ్యమంత్రి కేసీఆర్ చేయూతని అందిస్తున్నారని రాష్ట్ర పర్యాటక శాఖ అభివృద్ధి మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్త పేర్కొన్నారు. రజక సంఘం నాయకుడు బ్రహ్మయ్య ఆధ్వర్యంలో సైదాబాద్‌లో తెలంగాణ గాడ్గే రజక సంఘం కార్యాలయాన్ని ఉప్పల శ్రీనివాస్‌గుప్తా ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉప్పల మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న దొబీఘాట్, లాండ్రీషాపులకు, హెయిర్ కటింగ్ షాపుల కు నెలకు 250 యూనిట్ల కరెంట్ ఉచితంగా అమలు చేయడం జరుగుతుం దని తెలిపారు. దేశంలో ఏ నాయకుడు కూడా ఆలోచించని విదంగా వృత్తిదారులకు ఉచిత విద్యుత్ స్వయంగా కేసీఆర్ తీసుకున్న నిర్ణయం అన్నారు. బడుగు బలహీన వర్గాల సంక్షేమమే బిఆర్ఎస్ ప్రభుత్వం లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం ప్రెసిడెంట్ బ్రహ్మయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బోనాల ఉత్సవాలు : కార్పొరేటర్ భాగ్యలక్ష్మి



ప్యాచ్ వర్క్ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ భాగ్యలక్ష్మి

**మలక్‌పేట, జూలై 13 ప్రభాతవార్త :** మూసారాంబాగ్ డివిజన్‌లోని దేవాలయా ల్లో బోనాల ఉత్సవాలను పుస్కరించుకుని అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు డివిజన్ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. బోనాల పండుగను పురస్కరిం చుకుని డివిజన్‌లోని పలు దేవాలయాలవద్ద కొనసాగుతున్న ప్యాచ్ వర్క్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు ఉత్స వాలను శాంతియుత వాతావరణంలో ప్రశాంతంగా జరుపుకోవాలని కోరారు. డివిజన్ ప్రజలకు మౌలిక సదుపాయాలను కల్పించి డివిజన్‌ను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఇ రవికాంత్, సైట్ ఇంజనీర్ ఏడు కొండలు, గణేష్, ఉదయ్, మల్లేష్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## పెరిగిన ఇంటి పన్నులను తగ్గించడంలో సబితారెడ్డి విఫలం : చల్లా నర్సింహారెడ్డి



కార్పొరేషన్ కార్యాలయం ఎదుట ధర్నాలో ప్రసంగిస్తున్న చల్లా నర్సింహారెడ్డి

**సరూర్‌నగర్, జూలై 13 ప్రభాతవార్త:** మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో పెరిగిన ఇంటి పన్నులను తగ్గించడంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి విఫలమయ్యారని రంగారెడ్డి డిసిసి అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి ఆరోపించారు. కార్పొరేషన్‌లో పెరిగిన ఇంటి పన్నులను తగ్గింపుపై ఇచ్చిన హామీపై సబితారెడ్డి నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ గురువారం చల్లా నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో జిల్లెలగూడ స్వాగత్ గ్రాండ్ చౌరస్తా నుండి మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంవరకు ర్యాలీని నిర్వహించారు. అనంతరం కార్పొరేష న్ కార్యాలయంముందు పార్టీ నాయకులు, కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సింహారెడ్డి మాట్లాడుతూ పెరిగిన ఇంటి పన్నుల విషయం లో తగ్గిస్తామని మంత్రి కార్పొరేషన్ ప్రజలను మభ్యపెట్టి రాజకీయ పబ్బం గడుపుకుంటున్నారని విమర్శించారు. ఇంటి పన్నుల విషయంలో ప్రజల ఆందోళన గురించి గతంలో మూడు సార్లు సబితారెడ్డి దృష్టికి తెచ్చారనీ అయితే మంత్రి పన్నులు తగ్గిస్తామని హామీ ఇచ్చి తుంగలో తొక్కారని ఆయన ఆరోపించారు. ప్రధానంగా కాలనీ సంక్షేమ సంఘాలను తన వద్దకు రప్పించు కొని పన్నులు తగ్గిస్తామని మభ్యపెట్టారని పేర్కొన్నారు. ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేని మంత్రి తీరు పట్ల కార్పొరేషన్ ప్రజలు అసంతృప్తిగా ఉన్నారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో ఇక్కడి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ ఏనుగు జంగారెడ్డి, కార్పొరేటర్లు చల్లా కవితా బాల్‌రెడ్డి, సిద్దాల మౌనిక శ్రీశైలం, నాయకులు సురేందర్‌రెడ్డి, యాదయ్య, అహ్మద్ బామ్, ఎరుకల వెంకటేశ్‌గౌడ్, నవారు మల్లారెడ్డి, ఐతరాజు భాస్కర్, యాదిరెడ్డి, అరుణ పాల్గొన్నారు.

## వసంతపురి కాలనీలో రూ. 70 లక్షలతో సీసీ రోడ్డు పనులు : కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్

**మల్కాజిగిరి, జూలై 13 ప్రభాతవార్త :** ఈస్ట్ ఆనంద్ భాగ్ డివిజన్ పరిధిలోని వసంతపురి కాలనిలోని అనుకృష్ణ హాస్పటల్ దగ్గర నుండి వెంకటేశ్వరనగర్ రోడ్డు వరకు సుమారు 70 లక్షల రూపాయలతో కొనసాగుతున్న సీసీ రోడ్డు పనులను కార్పొరేటర్ వై.ప్రేమ్‌కుమార్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర భంగా అభివృద్దిపనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఆయన కోరారు. కాలనీలలో నెలకొన్న సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరించే విధంగా కృషి చేస్తానని ప్రేమ్‌కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమం లో డీఈ లౌక్య, ఏఈ శ్రీకాంత్, వర్క్ ఇన్‌స్పెక్టర్ రజినీకాంత్, సంపత్‌రావు, కిషోర్, జంగయ్య యాదవ్, ఎల్లారెడ్డి, నారాయణరెడ్డి, రాము, విశ్వనాథ్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలకు చదువుతోపాటు ఆటపాటలు ఎంతో ముఖ్యం : జెడ్ఈఓ అంకమరావు



సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న విద్యార్థులు

**ఎల్.బి.నగర్, జులై 13 ప్రభాతవార్త :** విద్యార్థులకు చదువుతోపాటు ఆటపాట లు ఎంతో ముఖ్యమని ఎల్బీనగర్ జోన్ భాష్యం పాఠశాల జెడ్ఈఓ అంకమ రావు అన్నారు. ఆర్కేపురం భాష్యం పాఠశాల ఫ్రెషర్స్ డే వేడుకలు పల్లవి గార్డెన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అంక మరావు హాజరై జ్యోతి ప్రజ్వల చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంత రం ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు పాఠశాల దశ ఎంతో కీలకమైనదని, ఈ దశలోనే విద్యార్థులు తమ భవిష్యత్తుకు బంగారు పునాదులు వేసుకోవా లన్నారు.పాఠశాలలో కల్పిస్తున్న వసతులను సద్వినియోగపరుచుకొని జీవితం లో గొప్పస్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ప్రిన్సిపల్ అప్పారావు మాట్లాడు తూ తమ పాఠశాలలో చదివే విద్యార్థులకు, చదువుతోపాటు అన్ని రంగాల్లో పేరుప్రఖ్యాతలు సంపాదించే విధంగా తీర్చిదిద్దుతున్నామన్నారు. పాఠశాలలో ప్రతి సంవత్సరము జరిగినట్లుగానే ఈ ఏడాది కూడా విద్యార్థులకు ఎన్నికలు నిర్వహించడం జరిగిందన్నారు. ఎన్నికల్లో ఎస్‌పిఎల్‌గా రిషికేష్, డిప్యూటీ ఎస్‌పిఎల్‌గా అక్షరరెడ్డి, ఏవియేటర్స్ హౌస్ లీడర్‌గా కీర్తన్, మెరైన్స్‌హౌస్ లీడర్‌గా సాయిరిత్విక్, ట్రాకర్స్‌హౌస్ లీడర్‌గా కార్తీకు ఎన్నుకోబడ్డారు. అనం తరం విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహు తులను అలరింపజేశాయి. కార్యక్రమంలోలిటిల్ చాంప్స్ హెచ్ఎం అనుపమ, ఉపాధ్యాయిని ,ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు, పార్కు స్థలాన్ని ఇప్పించాలని మర్రి లక్ష్మమ్మ కాలనీవాసుల వినతి



కమిషనర్‌కు వినతి పత్రాన్ని సమర్పిస్తున్న మర్రి లక్ష్మమ్మ కాలనీవాసులు

**హైదరాబాద్, జూలై 13 ప్రభాతవార్త :** బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాలాపూర్ మండలం, నాదర్‌గుల్ గ్రామంలో సర్వే నం. 68, 69,79,80లోని 58 ఎకరాలలో 41 సంవత్సరాల క్రితం అన్ని పర్మిషన్లు తీసుకుని 690 ప్లాట్లతో మర్రి లక్ష్మమ్మ కాలనీ లేఔట్ ఏర్పాటు చేసారు. లే అవుట్‌లో భాగంగా హై టెన్షన్ స్థంభాలకు రెండు వైపులా 60 అడుగుల రోడ్డుఉంది. ఈ నెల 11వ తేదీన మున్సిపల్ అధికారులు వచ్చి 60 అడుగుల మార్కింగ్ చేసి, పార్కు స్థలంలో బోర్డులు, హద్దు రాళ్లను నాటించారు. పక్కనే వ్యవసాయభూమి వారు పాతిన బోర్డులను 24 గంటలలోపే ధ్వంసం చేశారు. అంతేకాకుండా అధికారులను ఉద్దేశించి అసభ్య పదజాలంలో దూషిం చారని కాలనీ వెల్ఫేర్ సభ్యులు పేర్కొన్నారు. అనంతరం రోడ్డును పునరుద్ధ రించాలని, పార్కు స్థలాన్ని తిరిగి కాలనీకి ఇప్పించాలని, ఆక్రమణదారులను చట్ట ప్రకారం శిక్షించాల్సిందిగా మున్సిపల్ కమిషనర్‌ను కోరారు.

## సరస్వతీ క్షేత్రంలో ప్రత్యేక పూజలు..

**నేరెడ్‌మెట్, జూలై 13 ప్రభాతవార్త:** బాసర క్షేత్రంలోని శివయోగి నిర్మల అంబయ్య సిద్ధాంతి సిద్ధాశ్రమంలో సరస్వతి స్థూప, కోటి పార్తివ లింగ స్థూప సహిత ద్వాదశ జ్యోతిర్లింగాలకు మాసోత్సవం నిర్వహిస్తున్నట్లు వ్యవస్థాపకు లు శివ శ్రీ నిర్మల సంధ్య అంబికానాధ శర్మ దంపతులు పేర్కొన్నారు. కలశ స్థాపన, లక్ష్మిగణపతి పూజ, ద్వాదశ జ్యోతిర్లింగాలకు అభిషేకం, అభిషేకం, ఫలరస అభిషేకం, పుష్పార్చన, బిల్వార్చన, గణపతి, నవగ్రహా, రుద్ర హోమం, దీపోత్సవం, సామూహిక లలిత సహస్ర నామార్చనం తదితర ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందన్నారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.